స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ- 93

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 96 | హైదరాబాద్ | 13-4-1963 | శనివారము | 4 పేజీలు 7 నయాపైసలు

నగరంలో రక్షణశాఖ మెటలర్జికల్ లేబరేటరీ స్థాపన

హైదరాబాద్, ఏప్రిల్ 12

హైదరాబాద్‌లో స్థాపించబడనున్న రక్షణశాఖ మెటలర్జికల్ లేబరేటరీ స్థలాన్ని యీరోజ కేంద్ర రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, రక్షణశాఖ శాస్త్రీయ సలహాదారు డా॥ నూరీఖాన్‌లు సందర్శించారు. ప్రస్తుతము కలకత్తా సమీపాన ఇచ్చాపూర్‌లో ఉన్న యీ లేబరేటరీ భాగాన్ని ఇక్కడికి తరలించి విస్తృత పరుస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్థలాన్ని ఉచితముగానే ఇచ్చింది.

గొప్ప వేలం అమ్మకం

ఉస్మాన్‌గంజ్ పోలీస్ స్టేషన్ మరియు శ్రీ బి. కిషన్‌లాల్ మాజీ మేయర్ ఇంటి పెనుకప్రక్కనగల పిఫాలి ఇల్లు నెం: 5-3-881 అన్ని సౌకర్యములు గలిగి వెంట స్వాధీనపరుచబడు దానిని 14-4-63 ఆదివారం సా॥ 4-0 గం॥ తుది వేలంలో అమ్మబడును.

కమర్ & కంపెనీ ఆక్షనీర్స్

(B. A. G) హరిబాలి, నెం: 28-2-540.

నాగార్జునసాగర్‌కోసం అదనంగా 4 కోట్లకై అభ్యర్థన



(పైచిత్రం) నాగార్జున సాగర్ వద్ద విజయవిహార్ అను పేర్ కంటిమన్ను తవ్వి గృహానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 10 వ తేదీన ప్రారంభోత్సవం చేసిన పటి చిత్రం. (ప్రక్క చిత్రం) ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి 11 వ తేదీన డాం నిర్మాణ కృషిని తిలకించారు.

చార్మినార్ నుండి జాన్ కల్వర్టు అంధచోదకత్వం

ఏడు మైళ్ళదూరము 20 నిమిషాల్లో

హైదరాబాదు, ఏప్రిల్ 12

ప్రముఖ అమెరికన్ బందీజాతి కుడు జాన్ కల్వర్టు ఈ వేళ కండ్లకు గంతలు కట్టుకొని చార్మినార్ నుండి నిజాంబాదులోని మహాత్మాగాంధి విగ్రహం వరకు ఏడుమైళ్ళ దూరము 20 నిమిషాల్లో కారును నడుపుతూ వెళ్ళారు.

చార్మినార్ వద్ద ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉదయం 11-10లకు రెండు సింగపూర్ బాణాలు కళ్ళకు అడ్డుపెట్టి వానిపై ఆరు పొరలుగా గంతలు కట్టారు. దూటులో కారుకు వస్తున్న అడ్డాలను తప్పించుకొని జాన్ కల్వర్టు వేగముగా కారు నడుపడం రోడ్డుప్రక్కల నిలిచి వేలాది ప్రజలు తిలకించారు.

కంట్రోల్‌బోర్డు సమావేశం నిర్ణయం

ఇప్పటికి ఈప్రాజెక్టు నిర్మాణానికి 59.17 కోట్ల వ్యయం

విజయపురి, ఏప్రిల్ 12

తృతీయ ప్రణాళికా పథకాల నిమిత్తం యీ యేడాదిఇచ్చే సహాయంకాక నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణము కొరకై వినియోగించేందుకు అదనముగా కనీసం వాల్గుకోట్ల వరకయినా ఋణం ఇవ్వాల్సిందిగా కేంద్రాన్ని అభ్యర్థించడానికి నాగార్జునసాగర్ కంట్రోల్ బోర్డు సమావేశములో నిర్ణయించబడినది.

కంట్రోల్ బోర్డు 37వ సమావేశం నిన్న నాగార్జునసాగర్ డాం ప్రదేశం- విజయపురిలో- నిన్న జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ.పి. సుబ్బారెడ్డి కూడా హాజరైనారు. కేంద్ర జలవిద్యుత్కమీషన్ ప్రతినిధులుకూడా వచ్చారు.

ఈ యేడాది ప్రాజెక్టు నిర్మాణానికై కేటాయింపబడిన 10 కోట్ల వ్యయం మేరకు పనివివరాలను బోర్డు ఆమోదించింది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో 1952-53 సంవత్సరమందు 10కోట్లు ఖర్చుపెట్టారు. ఇప్పటికి అనగా 1962 మార్చి 31 వరకూ అయినవ్యయం మొత్తం 59.17కోట్లు.

నందికొండ జాలూ కాలువనిటివల్లయి ఆరగడానికి అనువుగా మెయిన్ కాలువ కాస్ట్ మేసనరీ పనులు తక్షణం చేపట్టడానికై 1:4 నిష్పత్తిలో రాష్ట్రము వ్యయపరిశీలనంత ధనాన్ని సహాయం చేసే ప్రతిపాదికపై కేంద్రమునుండి అదనపు 4 కోట్ల ఋణ సహాయము అర్థించాలని నిర్ణయించబడింది. నాగార్జునసాగర్ కాల్వల నిర్మాణములో తాముకూడా పాల్గొని త్వరగా పని పూర్తిచేయాలనికేంద్రగ్రామ కాలూ కాలైతులు ఉత్సాహము చూపుతున్నందుకు హర్షం వెల్లడించబడింది. డా॥ కె. ఎల్. రావు (ఎం. పి) అరైతుల అభిప్రాయాలనుబోర్డు సమావేశంలో వివరించారు.

పటిష్ఠ రక్షణ సన్నాహానికి అధికోత్పత్తి ఎంతో అవసరం

రవీంద్రభారతి ఆవరణలో అర్టుగ్యాలరీ

రాష్ట్ర లలితకళా అకాడమీ నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 12

రవీంద్రభారతి ఆవరణలో రాష్ట్ర సాహిత్య సంగీత నాటక లలితకళా అకాడమీలకు కలిపి ఒకే కార్యస్థానం నిర్మించి అందులో రాష్ట్రచిత్రకారుల ఆర్ట్ గ్యారీని ఏర్పాటు చేసేందుకు ఇతర రెండు అకాడమీలతో సహకరించి కృషి చేసేందుకు రాష్ట్రలలిత కళా అకాడమీ నిర్ణయించింది.

లలితకళా అకాడమీ సర్వసభ్య సమావేశం 7 వ తేదీన ఆంధ్రసాంస్కృతిక సంవత్సరమందిరంలో జరిగింది నూతన సంవత్సరం బడ్జెటు ఆమోదింపబడింది. రాష్ట్రంలోని హైదరాబాద్ విశాఖపట్నం, తిరుపతి మున్నగు ప్రదేశాల్లో నటా నిర్వహించే రాష్ట్ర చిత్రకళా ప్రదర్శనాలను కొంకాయిలో కూడా నిర్వహించాలని తలపెట్టబడింది.

అన్ని కొత్త ప్రభుత్వ భవనాలందు వాణిజ్య చిత్రాలు, తదితర కళాలంకరణ నిమిత్తం భవన వ్యయములో రెండు శాతం ధనం కేటాయించాలనిదిగా లలిత కళా అకాడమీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఆంధ్ర నృత్యరీతులను వెలార్చే శిల్పాలనుగురించిన సచిత్ర గ్రంథ ముద్రణకు కూడా నిర్ణయించబడింది. లేపాక్షి దేవాలయాన్ని గురించిన గ్రంథంకూడా ముద్రించబడుటకు పెట్ట బడింది; అనునెలకొక చిత్రకళా పర్యవరణను తేదలిచింది కూడా.

ఎవరేమన్నా సరే సహాయం కొన సాగుతుంది

అమెరికారాయబారి ప్రొ॥ గాల్‌బ్రెత్ స్పష్టీకరణ

బరోడా, ఏప్రిల్ 12

ఎవరేమని విమర్శించినా సరే భారత దేశానికి అమెరికా నుండి ఆర్థిక సైనిక సహాయము అందింపబడుతూనే ఉంటుందని అమెరికా రాయబారి ప్రొ॥ గాల్‌బ్రెత్ నేడిక్కడ అన్నాడు.

ప్రొ॥ గాల్‌బ్రెత్ అమెరికావారి వాయుమార్గ విమానముతో యీసాయంత్రం ఇక్కడికి వచ్చారు. స్థానిక ఎం. ఎస్. యూనివర్సిటీలో జనరల్ ఎడ్యుకేషన్ భవనాని శాయన ప్రారంభోత్సవము జరుపుతున్నాడు.

విమానాశ్రయములో ప్రొ॥ గాల్‌బ్రెత్ విలేకరులతో మాట్లాడుతూ ఇండియాకిస్తున్న సహాయంపట్ల అమెరికాలో విమర్శ ఉన్నమాట నిజమే నని అది ప్రతి ప్రజాస్వామ్య దేశములోనూ ఉంటుందనీ అన్నాడు. ఇండియా తదితర ఆసియాదేశాలు వైపా ఉపద్రవాన్ని తట్టుకోగలవని ఆశాభావించాడు.

తూర్పు ఇండియా-పాకిస్తాన్‌లలో పర్యటించిన అమెరికా అధ్యక్షుని ప్రత్యేక ప్రతినిధి వాల్టర్ రస్టోలు ముఖ్యముగా కాశ్మీర్ సమస్య విషయమై తన్నివర్తుటకి నిర్దిష్ట ప్రతిపాదనలతో కాలేదనీ మరప్రతిపాదనలూ అమెరికాకు మాంచేతలానికి లేదని ప్రొ॥ గాల్‌బ్రెత్ చెప్పాడు.

జాన్సన్‌లో శాంతి స్థాపనావసరం పట్ల ఇండియా దృక్పథములో అమెరికా పూర్తిగా పరిశీలిస్తున్న దని జాన్సన్‌లో తటస్థ జాతి రాయబారులు ప్రస్తావించారు. ప్రభుత్వాన్ని బలపరచాల్సిందేనని గాల్‌బ్రెత్ అన్నాడు.

మాతన అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ జూలై 15 నాటికి రామన్నట్లు ఆయన ప్రస్తావించాడు. అయితా తాను పూర్తిచేస్తున్న పని అంతా - కాశ్మీర్ సమస్యకూడా- పూర్తి అయ్యేవరకూ బౌల్స్ మాతన పదవిని స్వీకరించక పోవచ్చునని కూడా గాల్‌బ్రెత్ సూచించాడు.

మహారాజా భగత్ సింగ్ రావు గైక్వార్, వైస్‌ఛాన్సలర్ డాక్టరు జ్యోతీంద్ర మహాజాను ప్రొ॥ గాల్‌బ్రెత్‌కు స్వాగత మిచ్చారు.

బొగ్గు గనులకు వరప్రసాదం

12,000 కార్మికులకి ఐదులు ఒకే యంత్రంతో పనిచేయించే సౌకర్యం

జాన్, ఏప్రిల్ 12

పశ్చిమ జర్మనీ కోలోన్‌లోని లిగ్నయిట్ బొగ్గు గనులలో, రోజుకి సుమారు 20 గంటలు పరిచేసే ఒకలక్ష పదివేల టన్నుల బొగ్గునుత్పత్తి పైకి తీసుకురావడానికి నీలైన బ్రహ్మాండమైన యంత్రం ఒకటి యేర్పాటు చేశారు. 280 అడుగుల ఎత్తు, 660 అడుగుల పొడుగు 7,400 టన్నుల బరువుగల యీ యంత్రం 12 వేల మంది గని కార్మికులుచేసే పనిని ఎంతోసులువుగా మానవ ప్రమేయములేకుండా చేస్తుంది (తత్వవల్లన చోటికి సులభాయాసంగా భూమిమీద, తవంకటకానే వెడుతుంది. ఇది పదివేల కిలోవాట్లు శక్తిమంతమైన120ఎలక్ట్రిక్ మోటార్ల సహాయంతో పనిచేస్తుంది. పెద్దరకము ట్రాక్టర్లకి చక్రాలకి బదులుగా ఉపయోగించే రైమవంటివి 40 అడుగుల పొడుగు, పది అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తయిన 15 రైమల మీద యీ యంత్రం ఒకచోటనుంచిమరొక చోటికి ప్రయాణం చేస్తుంది. యీ యంత్రం బరువు పంక్కళాగంలోనూ కేంద్రీకరించకుండా యంత్రంఅంతటా ఉండేలా చూశారు. దీనివల్ల భూమి మీద చదరపు ఇంచుకి 19 పౌండుల బరువుకన్న ఎక్కువ వుండదు. అందుకనే ఎక్కడా యిది ప్రయాణం చేసిన చిహ్నాలు కనిపించవు.

ఈయంత్రంలో అన్నిటికన్నా అందరినీ ఆకర్షించే భాగం 57 అడుగుల వ్యాసం గల దీని చక్రం ఇది రాత్రి పగలు అనకుండా పది బల్బుల సహాయముతో ఒక్కొక్కసారి 8,800 విట్టర్ల బొగ్గునైకి తీసుకువస్తుంది. ఈచక్రాన్ని యంత్రంకన్న 80 అడుగుల లోతుకి 170 అడుగుల పైకి తీసుకు వెళ్ళవచ్చు గనుక మొత్తం 270 అడుగుల ప్రాంతంలోఉన్నబొగ్గుని, యంత్రాన్ని కదపనక్కరలేకుండా త్రవ్వవచ్చు.

గనులలో ఉపయోగించే ఇతర ఆధునాతనమైన యంత్రాన్ని పనిచేయించడానికి ఇద్దరు ఇంజనీర్లు అయిదుగురు సాధారణ సిబ్బంది అవసరంఅవుతారు. కృప్ కంపెనీ యీ కార్బి యంత్రాన్ని తయారు చేయడానికి 42 నెలలు తీసుకుంది. దీని ఖరీదు సుమారు 8 కోట్ల 25 లక్షల జర్మన్ మార్కులు. మన దేశంలో కూడా నెయివెల్లిలిగ్నైట్ గనులలో యీరకమైన యంత్రాలే జర్మనీ నుంచి దిగుమతి అయి అప్పుడే పనిచేస్తున్నాయి. (స్టోలీ.)

బాండుంగ్ వద్ద రైలుప్రమాదం

ఒకరోమంది మృతి, 85 గురికి గాయాలు

జకార్తా, ఏప్రిల్ 12

జకార్తానుండికాండుంగ్ వెళ్ళేఎక్స్‌ప్రెస్ రైలు నిన్న బాండుంగ్ సమీపాన ఒకలోయలో కూలిపడిన ప్రమాదమందు కనీసము 28 మంది ప్రయాణీకులు చనిపోయారు, మరో 85 మంది గాయపడ్డారు,

1956లో ఇటువంటి ప్రమాదమే జరిగి నందమంది చనిపోయిఉన్నారు.

మల్లీజార్ మైదానంలో యుద్ధ ప్రజ్వలన

వియంటైన్, ఏప్రిల్ 12

లావోస్‌లోని జార్ మైదానానికి ఆగ్నేయంగా 15 కిలోమీటర్ల దూరానగల పాంగ్‌సావన్ సమీపాన నేటి సాయింత్రము తిరిగి యుద్ధం ప్రజ్వలించినట్లు అధికార వర్గాలవారు తెలియజేశారు. పదిదినాల క్రితం కమ్యూనిస్టు దళాలకు తటస్థవర్గ దళాలకు మధ్య ప్రారంభమైన యుద్ధం యీ మధ్య విరమించబడిఉంది.

గతంలో ప్రజ్వలించిన లావోస్ యుద్ధం వివరాలు అందలేదు

క్రిందటివారంరయుద్ధంలో కమ్యూనిస్టు అనుకూల పాథెట్ లావోదళాలు వశపరచుకున్న తటస్థవాద దళాలకేంద్రం ఖాంగ్ ఖాంగ్ అనంతరం నేడు యుద్ధం ప్రజ్వలించిన ప్రదేశం తటస్థవాద దళాలకు రెండో కేంద్రం ఈ పాంగ్ సావన్ ప్రాంతంలో నేటి ఉదయంవరకూ అదుపులోనే పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నదట.

లావోస్ ప్రధాని విన్స్ సావన్న ఫూమా అభ్యర్థనపై అంతర్జాతీయ కంట్రోల్ కమీషన్ జార్ మైదానానికి ఒకసారి వెళ్ళివచ్చింది, మరోసారి వెళ్లడానికి సిద్ధపడింది. కమ్యూనిస్టు పిట్నాందళాలు పాథెట్ లావో దళాలకు హోయపడుతున్నట్లున్న ఆరోపణను విచారించాలని కూడా లావోస్ ప్రధాని కోరిఉన్నారు. అవసరమైతే యీ యుద్ధాన్ని నిరోధించడానికి విదేశీసహాయం పొందదలిస్తే అమెరికా తాను సహాయపడడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించి ఉంది.

నేడు జార్ మైదానానికి రైలుదేర వలసి ఉన్న అంతర్జాతీయ కంట్రోల్ కమీషన్ బృందానికి వియన్‌టైన్ విమానాశ్రయంలో విమానంలో వెళ్ళేనిమిత్తం అనుమతి నిరాకరించబడింది. కాగా వారి ప్రయాణం రేపు ఉదయానికి వాయిదా పడింది- అదే విమానంలో సేవలకు ముందుల సప్లయిలు కూడా వెళ్లవలసి ఉన్నాయి-

ఈలోగా జార్ మైదానంనుండి కాందిశీకులు, గాయపడినవారూ వస్తూనే ఉన్నారు- అక్కడ ఇంకా 800 మంది స్త్రీలు, పిల్లలు చిక్కుకొని ఉన్నట్లు వారు చెబుతున్నారు- ఈ ప్రాంతంలోని వారిని సురక్షిత ప్రాంతాలకు పంపడం క్రిందటివారంలోనే మొదలైంది: ఈ వస్తున్న కాందిశీకులంతా తటస్థవర్గ దళాల అధికారులు నిజ్పంది కుటుంబాలవారే.

కృష్ణనుండి మద్రాసుకు మంచినీటికాలువ

ఆంధ్రప్రదేశ్ ఒకరూపాయైనా వెచ్చించే పరిస్థితుల్లో లేదనిశ్రీసంజీవరెడ్డి స్పష్టీకరణ

మద్రాసు, ఏప్రిల్ 12

కృష్ణానదినుండి 5 శతకోటి ఘనపుటడుగులనీరు మద్రాసు రాష్ట్రానికి ఇవ్వాలన్న సిద్ధాంతాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించినప్పటికి ఇప్పటికే అనేక ప్రాణాధార ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం భరిస్తున్న ఆంధ్రప్రదేశ్ మద్రాసు నీటిసప్లయి పథకానికై ఒక్కరూపాయైనాసరే వెచ్చించేస్థితిలో లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి ఇక్కడ అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి రెండు దినాల మకాముపై మద్రాసుకు వేటిపదయం వచ్చారు. వేకాయన విలేకరులతో ముచ్చటిస్తూ కృష్ణనుండి మద్రాసుకు కాలువ నిర్మించే పథకానికి కేంద్రం వేరుగా ఋణమిచ్చినట్లయితే అత్యంతరం ఉండదని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకై ఏటా 10కోట్లు ఆంధ్రప్రదేశ్ వెచ్చిస్తున్నది. ఆమోదం అభించిన శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల్ని ప్రారంభించాల్సి ఉన్నది. ఈ పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ స్వయంగా మద్రాసు కాలువతోసంధాన పెట్టించే అవకాశంలేదని శ్రీ సంజీవరెడ్డి స్పష్టపరిచారు.

ఈ మద్రాసు కాలువ పథకానికి అర్హతవుంది. ఏ రాష్ట్రమైతే భారం భరించాలి అను వివరాలు ఆలోచింపబడనే లేదు, కాలువ సైజు, అది ప్రవహించవలసిన ప్రదేశంలోని భూమి వివరాలు మున్నగువాటి వర్తమానమే అగలేదు. ఇవన్నీ ఎప్పుడు జరుగుతుందో తెలియదు. ఏమైనా ఇది కేంద్ర పరిశీలనం కిద్దపట్టవలసిన విషయం అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

మద్రాసు నగరానికి త్రాగునీరు మంచినీరు సప్లయి చేసేందుకే కాలువ తవ్వడం సాధ్యపడదు. ఉభయ రాష్ట్రాలకూ ప్రయోజనకరంగా యీ కాలువ పథకం చేపట్టబడాలి కాలువపోయే ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ నీటి అవసరాలు దృష్ట్యా ఖర్చవుతుంది.

శ్రీ కృష్ణశాస్త్రికి బొంబాయి ఆంధ్ర సంఘ సన్మానం

బొంబాయి, ఏప్రిల్ 12

ప్రఖ్యాతాంధ్రకవి, హైదరాబాద్ రేడియో కేంద్రంలో స్క్రిప్ట్ వర్టు విభాగం ప్రయోక్తగాను శ్రీ దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రికి నేడు బొంబాయి ఆంధ్ర సంఘము వారు సన్మానం జరిపారు.

కేంద్ర సమాచార మంత్రి సన్మాన సభకు అధ్యక్షతవహిస్తూ శ్రీ కృష్ణశాస్త్రి సృజనాత్మక మేధాసంపత్తిని తెలుగు సారస్వతానికి చేసిన సేవను ప్రస్తుతించారు.

బొంబాయి ఆంధ్ర మహాసభాధ్యక్షుడు శ్రీ వి.ఎన్. మూర్తి, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ శ్రీ పోడూరి యజ్ఞన్నశాస్త్రికూడా ప్రసంగించారు.

కాలువ సైజు నిర్ణయం కావాలి అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అన్నారు.

నదీ జలాల్లో విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంకా అభిప్రాయం తెలుపలేదని ఆయన మరో ప్రశ్నకు జవాబుగా అన్నారు.

విద్యుచ్ఛక్తి అవసరాలుతీరాలంటే వందకోట్లు కావాలి

నగరంలో విద్యుత్తురేషనింగ్ డిసెంబర్‌లో తొలగవచ్చునని శ్రీ ఎ. సి.

హైదరాబాద్, ఏప్రిల్ 12

రాష్ట్రంలో వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు కావలసిన మొత్తం విద్యుచ్ఛక్తి అవసరాల ప్రకారం అత్యసాధనకు పూనుకోవాలంటే వందకోట్లు అవసరమౌతుందని రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి నేడు తెలియజేశారు-

నగరంలో యీ యేడాది అమలుపరచబడుతున్న విద్యుచ్ఛక్తి పొదుపు పాటకం విషయంగురించి ప్రస్తావించి శ్రీ ఎ. పి- బహుళా డిసెంబరువాటికి విద్యుచ్ఛక్తి రేషనింగ్ తొలగిపోవచ్చునన్నారు-

కొత్త పథకాల ద్వారాను, ఉన్న విద్యుత్ కేంద్రాలలో ఉత్పత్తి అభివృద్ధి సాధన ద్వారాను విద్యుచ్ఛక్తి డిమాండును తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

రాజా ఎలక్ట్రికల్స్ సంస్థ షోరూమును నేడు ప్రారంభిస్తూ శ్రీ ఎ. పి. పై అంశాలు చెప్పారు. డిప్యూటీ స్పీకర్ శ్రీ వానుదేవయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రక్షణ నిధికై రు. 318 లు మంత్రికి అందజేయబడింది.

నీలకంఠం నర్సిములు బట్టల దుకాణం

ESTD. 1914 సుల్తాన్ బజార్, హైదరాబాద్ ఫోన్ 24907

రు. 100/- నుండి రు. 700/- వరకు

"నిలువగల బనారస్ చీరెలు" ప్రత్యేక స్టాక్ వచ్చింది.

బాలసేవికల శిక్షణ కేంద్రాలు

8 కేంద్రాలకు ప్రభుత్వం మంజూరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

బాలసేవికల శిక్షణ నిమిత్తము భారత ప్రభుత్వము ఎనిమిది కేంద్రాలకు మంజూరు చేసింది. ఈ ఎనిమిదిటిలో ఇప్పటికే అరు కేంద్రాలను ప్రారంభించడము కూడా జరిగింది అదనపు కేంద్రాలు మంజూరుచెయ్యాలని ప్రభుత్వము ఉద్దేశించడము లేదు. 1963-64వ సంవత్సరములో ఈ పథకం పూర్తి అయ్యేదాకా ఈ కేంద్రాలలో మొత్తము సుమారు 400మంది బాలసేవికలు శిక్షణ పొందుతారు. వీరు ఎంతమంది అవసరమో ఆ అంచనాకు పరిగ్గా ఎంతమంది తక్కువవుతారో ఇప్పుడే చెప్పడానికి వీలుపడదు.

మిగతా రాష్ట్రాలలో ఈ కేంద్రాలు ప్రారంభించడానికి కాలపరిమితేమీ నిర్ణయించలేదు. ఆవిషయము ఆయా రాష్ట్రాలలోశిక్షణపొందిన బాలసేవికలవసరాలపై ఆధార పడియుంటుంది.

ఈ విషయాలు ఈవేళ లోకసభలో శ్రీ పిద్దేశ్వర్ ప్రసాద్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖితముగా సమాధానము ఇస్తూ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి తెలియజేశారు.

రెండు చైనా పత్రికల ప్రతుల జప్తు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

1963మార్చి 29వ తేదీ చాటి చైనాటుడే" అనే పత్రిక కాలూరు పత్రికలన్నిటిని, 1963ఫిబ్రవరి మాసపు "ఈస్టర్న్ వర్డు" అనే పత్రిక కాలూరు ప్రతులన్నింటినికూడా భారత ప్రభుత్వము జప్తు చేసింది.

భారత దేశములోని చైనాయాయకార శాఖాధికారులు ప్రచురించిన "చైనా టుడే" అనే పత్రికలోనూ, లండన్‌లో ప్రచురింపబడిన "ఈస్టర్న్ వర్డు" అనే పత్రికలోనూ అభ్యంతరకరమైన విషయాలు ఉండడముచేత ప్రభుత్వము ఈచర్య తీసుకొన్నది.

భారత ప్రభుత్వ దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ జారీచేసిన ఉత్తరువు ద్వారా ఇరవై ఐదు ప్రతుల అమ్ముకుమ్ముకేశారా కంపెనీ, వీటలో ఏప్రైవాటాన్ని భారతదేశపు పునర్ముద్రణ లేదా వాటి అనువాదము నిషేధించబడింది.

భారతీయ రైల్వేలు

ఫిల్ముశాఖ డాక్యుమెంటరీచిత్రం

బొంబాయి, ఏప్రిల్ 12

రైల్వేవారోత్సవము సందర్భంగా ఫిల్ముశాఖ తీసిన "జీవన రేఖ" అనే డాక్యుమెంటరీ చిత్రము నేడు దేశవ్యాప్తముగా విడుదల చేయబడింది. ఈ చిత్రములో ప్రజల సాంఘిక, ఆర్థిక జీవన రంగములో భారత రైల్వేల ప్రాముఖ్యతను ప్రాశస్త్యము కల్పించారు.

ఏప్రిల్ 12వ తేదీన దేశవ్యాప్తముగా విడుదల కానున్న భారతీయ వార్తా చిత్రములో 1962వ సంవత్సరపు సాహిత్య అకాడమీ బహుమతుల ప్రదానము, శ్రీలాలాధరులకు అర్జున బహుమతుల ప్రదానము కూడా చూపుతారు.

విదేశాలకు శత జయోత్సవాలలో ఒక భాగముగా "విద్యలో ఆత్మార్పిత విలువలు" అనే అంశంపై ఏర్పాటైన గోష్ఠిని ప్రారంభించేందుకు రాష్ట్రపతి కోయంబత్తూరు విచ్చేసిన సందర్భము. విశాఖపట్టణములోని హిందుస్థాన్ కేబుల్ విద్యాలయ కేంద్రములో "జలక" అనే ఒక పరుగుల కావ్య నిర్మాణము పూర్తి అయిన సందర్భం కూడా దృశ్యాలలోకూడా ఇందులో చేర్చారు.

శ్రీకారంగానికి సంబంధించి పూనాలో జరిగిన దేవిన్‌కప్ టెన్నిస్ ఆటల పోటీలు ఇందులో చూపించారు.

ఫిల్ముశాఖ ప్రస్తుత ఆత్మవసర పథకములో తీసిన "కాలువలలో" అనే చిత్రము ఈనెల 12వ తేదీన విడుదల అయింది.

విద్యార్థులు తమ చదువులతో రక్షణ కృషికి ఎలాతోడ్పడతారో ఇందులో సూచించబడింది.

పైన్యంలో యువకులకు అవకాశాలు

గుంటూరు, ఏప్రిల్ 12

భూమి సైన్యము యొక్క వివిధ విభాగాలలో పనిచేయడానికి మెట్రిక్యులేట్లు అవసరం చాలా ఉన్నది. ఎంతమంది దృఢకాయులగు యువకులు ముందుకువచ్చినా సైన్యములో వారికి స్థానము లభించగలదు-అని అసిస్టెంట్ రిక్రూటింగ్ ఆఫీసర్ మేజర్ ఆర్.డి. మూర్తి ఇక్కడ తెలిపారు.

ఆర్యసమాజ కార్యకర్త మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 12

నిజాంప్రాంతపు ఆర్యసమాజ్ అధ్యక్షులు వై. కాలకాలయ్య నిన్న మూడోపల్లిలో దివంగతులైనారు. వీరిమృతి పందర్భముగా సుల్తాన్ బజార్‌లోని ఆర్యప్రతినిధిసభ కార్యాలయము మూసివేయబడింది.

గోకర్ణ్ సం॥ చైత్ర బ॥ చవితి వ 8-55 అమా రాత్రి వ 3-23 రా వ 9-38 మొ: 10-19 వరకు (శాలివాహన శకము : 18-1-1885) 18-4-1968 శనివారము

"ఈ తెరువునఁ జరియించుచు నేతె అఁగు నైనఁ దప్పె నేనియు
బురుషుం డాతత వాక సుఖము గనుఁ దోతెంచును మగుడ సద్బుధుల వంశమునన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

18 ఏప్రిల్ 1968

శనివారము

ఇంగ్లీషు భాష ప్రాముఖ్యత

—(o)—

మూడు వాలుగు రోజుల కిందట సెంట్రల్ ఇంగ్లీషు ఇన్‌స్టిట్యూట్ వార్షిక సమావేశమునందు ప్రసంగించుచు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ యస్. యమ్. శ్రీనగేశ్ ఇంగ్లీషుభాష ప్రాముఖ్యతను చక్కగ వివరించారు. ఇంగ్లీషు భాష ప్రాముఖ్యతను తెలియజేసినందుకు శ్రీనగేశ్ గారిని మేము అభినందించుచున్నాము.

ఆధునిక ప్రపంచములో ఆంగ్ల భాషయొక్క ప్రధానపాత్రను ప్రత్యేకించి శాస్త్రీయ, సాంకేతిక రంగములయందు ఆంగ్ల భాష నిర్వహించు చున్న అత్యంత ప్రముఖమైన పాత్రను గవర్నర్ శ్రీనగేశ్ ఉగ్గడించి వారు. ఆంగ్లభాష కేవలము పరిపాలనా స్థాయిలో మాత్రమే వాడబడుటలేదు; ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి మధ్య వ్యవహారాలకు ఆంగ్లభాషయే ప్రాతిపదిక; అంతేగాక మన దేశములోని విశ్వవిద్యాలయములన్నిటిలోను బోధనా భాష ఆంగ్లభాష; అందుచేత అన్ని విధాల ఆంగ్లభాషతో మనకు అవినాభావ సంబంధములున్నవను అభిప్రాయాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ వెల్లడించినారు. అభివృద్ధి చెందిన యితర దేశాలతోపాటు యీరోజు మనము గూడ శాస్త్రీయ, సాంకేతిక ప్రగతిలో పాలుపంచుకొనడానికి గట్టిగా ప్రయత్నిస్తున్నాము. ఇందువలన యీ ఆధునిక కాలములో ఇంగ్లీషుభాష మన దేశానికి మరింత విలువైనదని శ్రీనగేశ్ గారు నొక్కి చెప్పినారు.

మన దేశములో ఇంగ్లీషు భాషకున్న విలువ, ప్రాముఖ్యత దృష్ట్యా ఇంగ్లీషు భాష పరిజ్ఞానాన్ని విస్తరించడానికి కృషి జరుపుచున్న సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషువంటి సంస్థల ప్రాధాన్యత యినుమడించుచున్నది. ఆంగ్లభాష పరిజ్ఞానాన్ని పెంపొందింపజేయడానికి, ఆంగ్లభాషను సులువుగ అభ్యసించడానికి అనువైన చక్కని బోధనా పద్ధతులను అభ్యాధునికమైన సరళిలో వివరించడానికి యీ ఇంగ్లీషు సంస్థ పాటుపడుచున్నది. ఈ సంస్థ, గవర్నర్ శ్రీనగేశ్ గారు ప్రసంగించినట్లు, స్థాపించబడిన తరువాత నాలుగున్నర సంవత్సరాల అత్యల్ప వ్యవధిలో శ్లాఘనీయమైన సేవను ఒనరించినది. ఈ సంవత్సరము వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 55 మంది అభ్యర్థులు తొమ్మిది మాసాల శిక్షణను పూర్తిచేసినారు. వీరికి డిప్లోమాలు యివ్వడానికి ఉద్దేశించిన వార్షిక సమావేశములో మన రాష్ట్ర గవర్నర్ శ్రీనగేశ్ గారు ఉపన్యసించినారు. గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలములో మొత్తము 510 మంది అభ్యర్థులు యీ సంస్థలో ఆంగ్ల విద్యాబోధనా పద్ధతులయందు శిక్షణను పొందినారు. వీరు తమ తమ రాష్ట్రాలకు వెళ్ళి ఆయా రాష్ట్రాలలోని ఆంగ్ల ఉపాధ్యాయులకు బోధనా పద్ధతులను, అందలి మెలికలను వివరించగలరు. కేరళ, బెంగుళూరు, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మొదలగు ప్రదేశాలయందు ప్రాంతీయ సంస్థలు స్థాపితమయి ఆంగ్లభాషబోధనా తరగతులను ప్రారంభించినవి.

ఆంగ్లభాషను కొందరు మూఢముగా వ్యతిరేకించినప్పటికిని ఆ భాష ప్రాధాన్యత రోజురోజుకు పెరుగుచున్నది గాని తరుగుటలేదు. మద్రాసు రాష్ట్రములోని ఒకజిల్లాయందు ప్రాంతీయ భాషలో విద్యాబోధన జరుపుటకు చేసిన ప్రయత్నము విఫలమయినది. కొన్ని చోట్ల విశ్వవిద్యాలయస్థాయిలో ప్రాంతీయభాషను ప్రవేశపెట్టడానికి ప్రయత్నాలు జరుగుచున్నవి. ఈ ప్రయత్నాలు ఫలించే సూచనలు కనుపించుటలేదు. మన రాష్ట్రములో మాత్రము ఆంగ్లభాష వ్యతిరేకత వెగిలితలలు వేయలేదు. ఇందుకు సంతోషించవలసియున్నది. మన రాష్ట్ర విద్యాశాఖ ప్రతి జిల్లాలోను ఒక ఆంగ్ల పాఠశాలను స్థాపించడానికి, మరియు మూడవ తరగతి నుండియే ఆంగ్లభాషను బోధించడానికి నిర్ణయించి ఆదర్శప్రాయముగా వ్యవహరించినది.

సింగరేణి గనులలో బొగ్గు ఉత్పత్తి

హైదరాబాద్, ఏప్రిల్ 12

గత సంవత్సరంలో సింగరేణి కాలరీసుల్లో 82166 టన్నుల బొగ్గు అధికంగా ఉత్పత్తి జరిగింది.

1962-63సంవత్సరంలో 8282166 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. ఈ సంవత్సరానికి పెట్టుకున్న లక్ష్యము అవలుకు 82 లక్షల టన్నులు.

అత్యవసర పరిస్థితిలో పరిపీడన

పెరిగిపోతున్నదని హిందీ మజ్దూర్ సభ అధ్యక్షుని ప్రకటన

బాల్మియానగర్, ఏప్రిల్ 12

హిందీ మజ్దూర్ సభ అధ్యక్షులు పి. ఎస్. చిన్నాదురై ప్రస్తుత అత్యవసర పరిస్థితిని ఉపయోగించుకొని ధనికులు యింకా ధనికులవుతున్నారని బలహీనుల పీడనలు పెరిగి పోతున్నదని ఇక్కడ అభిప్రాయపడినారు.

హిందీ మజ్దూర్ సభ పదకొండవ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చిన్నాదురై వివిధ ఆదాయ వర్గాలలోని అసమానతలు తగ్గించడానికి ప్రభుత్వం గట్టిగా కృషిచేసి కార్మికులలోను మధ్యాదాయవర్గాలలోను విశ్వాసాన్ని పెంచవలసి కోరారు-స్వార్థపరులు నేటి అత్యయిక పరిస్థితిని ఉపయోగించుకొని లాభపడకుండా చేయవలెనన్నారు-

ప్రఖ్యాత హైదరాబాదు చిత్రకారుడు శ్రీ కె. శేషగిరిరావు

చిత్రాల ప్రదర్శనను నేటి సాయంత్రము 5-30 గంటలకు ఆంధ్రా సారస్వత పరిషత్తు హాలులో పాలార్ అంగుస్ మ్యూజియం డైరెక్టర్ వి. ఎల్. దేవ్‌కర్ ఆవిష్కరిస్తారు. ఈప్రదర్శన రోజు సాయంత్రం బాల్గురంటల నుంచి 8-30 గంటలవరకు ఈనెల 18వ తేదీ వరకు ఉంటుంది.

చైనా దాడిని ఎదుర్కొనడానికి సిద్ధమే

ఇండియా అన్నివిధాలా ఆయత్తమవుతున్నదని శ్రీమతి గాంధి వివరణ

న్యూయార్కు, ఏప్రిల్ 12

భారతదేశంపై చైనా జరిపిన దాడివల్ల కల్గిన భారాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇక్కడ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో తెలిపింది.

క్లిష్టపరిస్థితులు చైనా తెచ్చిన ముప్పు ప్రభావి నెదుర్కొను ఉత్సాహాన్ని పట్టుదలను అధికము చేశాయని అన్నారు వీరు.

చైనా తిరిగి భారత సరిహద్దులపెంట సైన్యాన్ని కేంద్రీకరించిఉంచిన దని వేలాదిమంది సైనికుల ఉపసంహరించుకోవలసిందు కాము తిరిగి దాడి చేయగలమని చెప్పారని శ్రీమతి గాంధి అన్నారు. చైనాకు రాజ్యవిస్తరణ కాంక్ష ఒక్కటేకాదని ఆగ్నేయ ఆసియాలో, ఆఫ్రికాలో భారతదేశపు కుట్రలను తగ్గించదలుస్తున్నదని భారత ప్రజాస్వామిక విధానము జరియు కట్టవిధానంపై చైనా దెబ్బతీయదలుస్తున్నదని అన్నారు.

భారతదేశం చైనా ముప్పును ఎదుర్కొనగలదని అన్నివిధాలా చైనా దాడిని ఎదుర్కొనడానికి భారతదేశం ఆయత్తమవుతున్నదని శ్రీమతి గాంధి చెప్పారు- భారతదేశానికి చైనామధ్య రాగఅముప్పు మొదటి నుండి తెలుసన్నారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్

ఆరల్ రాజ్యాల పర్యటన పూర్తి చేసుకొని రాక

బొంబాయి, ఏప్రిల్ 12

ఇరోపియా, సూడాన్ లిబ్యాఅరబ్ రిపబ్లిక్‌లలో 19 రోజులు పర్యటించి ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ స్వదేశానికి తిరిగివచ్చారు.

వీరు ఈరోజే ఇక్కడి నుండి ఢిల్లీకి వెళ్ళారు.

భారత ఉపరాష్ట్రపతి డాక్టరు జాకిర్ హుసేన్ తమ ఎనిమిది రోజుల అధికార పర్యటనను పూర్తిచేసుకొని నిన్న రాత్రి కైరో నుండి భారతదేశానికి బయలుదేరారు.

వీరు తమ ప్రయాణానికి ముందు లిబ్యాఅరబ్ రిపబ్లిక్ ప్రధాని అబ్దుల్ తో సంప్రదించారు- లిబ్యాఅరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షులు అబ్దుల్ లతీఫ్ బోఘాదిని కలిశారు.

అప్పే సంస్కృత నిఘంటువులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

అప్పే విద్యార్థుల పరిస్కృత ఆంగ్లము, ఇంగ్లీషు-సంస్కృతం నిఘంటువుల వెల తగ్గించడానికిగాను వీటి పునర్ముద్రణకు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ సబ్సిడీ ఇచ్చింది. యిందు మూలముగా అప్పే సంస్కృత ఆంగ్లీషు నిఘంటువు వెల రూ- 20 లనుంచి రూ- 6 లకు, ఇంగ్లీషు- సంస్కృతం నిఘంటువు వెల రూ- 12 లనుంచి రూ- 4 లకు తగ్గుతుంది- సంస్కృత విద్యార్థులకు అప్పేనిఘంటువులు సరసమయిన వెలకు అమ్మేలా చెయ్యడానికే కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఈ సౌకర్యం కలుగజేసింది-

జమ్మూ- కాశ్మీర్‌కు యాత్రికుల సంఖ్య

గత సంవత్సరం లక్షమంది దర్శించారట

జరోజా, ఏప్రిల్ 12

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రానికి వచ్చే పర్యటకుల సంఖ్య ఒకటి కొకటిగా పెరుగుతున్నదని గత సంవత్సరము లక్షమంది యాత్రికులు తమ రాష్ట్రానికి వచ్చారని జమ్మూ- కాశ్మీర్ టూరిజమ్ డిప్యూటి డైరెక్టర్ జి ఎస్. రైనా తెలిపారు- అత్యవసర పరిస్థితి వల్ల కేంద్రప్రభుత్వం రద్దుచేసినయాత్రికుల పర్యాటన సౌకర్యాలు ఇప్పుడు పునరుద్ధరింపబడుతున్నాయని గూడా వీరు తెలిపారు.

శ్రీ శోభకృతునామ సం॥ చైత్ర బ॥ పంచమి ఆదివారము 14-4-1968 రోజున అడ్డిమెట్టులోని శాలివాహన సమాజములో శ్రీ యిటిక్యాల గంగారామాచార్య (60)వ వార్షికోత్సవ పందర్భమున ఈక్రింది కార్యక్రమము జరుపబడును- ముఖ్యాహ్నం రెండుగంటలకు శ్రీ పద్మనాభ పూజ రాత్రి 9 గంటలకు భజన రాత్రి 10 గంటలకు ఆత్మవిచారణ.

పాకిస్తాన్ - చైనాలతో ఒప్పందానికి రావాలట

ఇండియాకు పాకిస్తాన్ విదేశాంగమంత్రి సలహా

ఢాకా, ఏప్రిల్ 12

కాశ్మీరుపై పాకిస్తాన్‌తోను ఇండియా-చైనా సరిహద్దు వివాదములో చైనాతో అంగీకారానికి రావడము భారతదేశానికే మంచిదని దీని వల్ల భారత ప్రయోజనాలు పరిరక్షణజరుగుతుందని పాకిస్తాన్ విదేశాంగమంత్రి భుట్టో అన్నాడు.

భారత వర్గాల దృష్టిలో ఉంచుకొని తాము ఈ విధంగా అంటున్నామని పాకిస్తాన్-చైనాలతో ఇండియా ఒప్పందానికి రావాలని కోరారు భుట్టో.

ఇండియాతో స్నేహానికి కృషిచేస్తున్నాను

పాక్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్ ప్రకటన

రావల్పిండి, ఏప్రిల్ 12

తాను అధికారములోకి వచ్చిన క్షణమునుండి భారతదేశముతో సంబంధాల అభివృద్ధి చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు ప్రసిడెంట్ అయూబ్ ఖాన్ ఇక్కడికి వచ్చిన హిందువులు సిక్కులతో మాట్లాడుతూ అన్నారు.

అదే తాము చేస్తున్న కృషిని భారతీయవర్గాలు పరిగ్రహించడము లేదని అన్నారు వీరు. ఇండియా-పాకిస్తాన్‌లు శాంతి సామరస్యంతో మెలగాలని తాము అభిలషిస్తున్నామని తెలిపారు ఈ దేశాల సమస్యలు ఇబ్బందులకు అంతు ఉండదని అయూబ్ ఖాన్ తెలిపారు. యీ సిక్కులు హిందువులు హనన్ అడ్డాలో జరిగే వైశాఖ ఉత్సవాలకి వచ్చారు.

తూర్పుపాకిస్తాన్‌లో రైల్వేకార్మికులపై కాల్పులు

20 మందికి గాయాలు

ఢాకా, ఏప్రిల్ 12

చిట్టగాంగ్‌లోని పహర్తలి రైల్వే యార్డువద్ద పదిహేను రైల్వే కార్మికులు వారి పాలుపాలివరులు ప్రదర్శనలు జరుపగా వారిని చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరుపడముతో దాదాపు ఇరువదిమంది గాయపడినారు, వీరిలో ఇరువురికి తీవ్రముగా గాయాలు తగిలినవి. ఈ ప్రదర్శకులు ఇదరిపోనిదారాగరించడమేకాక పోలీసులపై ఇటుకలను రాళ్ళనురువ్వారట.

గణేశ్ ఖిండ్‌లో జరిగిన ప్రమాదం

పూనా, ఏప్రిల్ 12

గణేశ్ ఖిండ్ విద్యుత్ ఉత్పాదక కేంద్రములో గత నెల 18వ జరిగిన పేలుడు ప్రమాదములో మరణించిన ముగ్గురు పనివారల కుటుంబాలకై గ్రాచుటిగాను పట్ట పరిహారముగాను రూ. 65వేల చెల్లింపజేయడానికి పూనా విద్యుత్శక్తి సరఫరా కంపెనికై రెక్టర్ల బోర్డు నిర్ణయించింది.

నగర వాటర్ వర్క్సు శాఖ స్వాధీనంచేసుకొనే సమస్య

స్థాయీ సంఘపరిశీలనకు తిరిగి పంపాలని కార్పొరేటర్ల సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 12

మొన్న జరిగిన నగర మున్సిపల్ కార్పొరేషన్ అర్జరన్ సమావేశంలో వాటర్ వర్క్సు శాఖను కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవాలన్న ప్రతిపాదనను నిలుపుదల చేస్తూ దీనిని పరిశీలన నిమిత్తం తిరిగి స్థాయీ సంఘానికి పంపాలన్న సూచన చేయబడినది. ఈ సమావేశానికి మేయర్ శ్రీ కుతికుముదినీదేవి అధ్యక్షత వహించారు- ఈ అంశంపై కమిషనర్ ప్రతిపాదించిన నోట్‌పై జరిగిన చర్చలో సమావేశములోని 8 మంది సభ్యులు పాల్గొన్నారు.

దోపిడిదొంగ జగ్మల్ సింగ్ అరెస్టు

జైపూర్, ఏప్రిల్ 12

జగ్మల్ సింగ్ అను దోపిడిదొంగ గత రాత్రి పాకిస్తాన్ భూభాగములో అరెస్టు చేయబడినాడని తెలుస్తున్నది-

మరో 6 వందల భారత యుద్ధ ఖయిదీల విడుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

చైనా మరో 6 వందల భారత యుద్ధఖయిదీల విడుదల చేయదలచినటుల చైనా రెడ్ క్రాస్ సంస్థ భారత రెడ్ క్రాస్ సంస్థకు తెలిపింది.

ఈ యుద్ధఖయిదీలలో 181 మంది ఏప్రిల్ 17వ తేదీన కిబుతుకు ఉత్తరంగా కలకా టిటుంగ్ వద్ద అప్పగించబడుతారు. మిగతా 469మంది కాంగ్ కనుమవద్ద విడుదల చేయబడుతారు- అయితే వీరు ఏ తేదీన విడుదల చేయబడేది ఇంకా తెలియరాలేదు.

ఎగువసీలేరు హైడ్రో విద్యుత్పథకపు సివిల్ పనులు

హైదరాబాద్, ఏప్రిల్ 12

ఎగువసీలేరు హైడ్రో విద్యుత్పథకానికి సంబంధించిన సివిల్ పనులు అమలుకు తీసుకోవడట్లు యిక్కడకు తెలియవచ్చింది. స్విస్ ఉత్పత్తిదారుల నుంచి జనరేటర్లు టర్బైన్లు మొదలయినవి తెప్పించుకొనుటకు అవసరమయ్యే దిగుమతి లైసెన్సులు కూడా అందాయని తెలుస్తున్నది.

కాంగ్రెస్ సభలో గందరగోళం

రౌడీలచే ఇటుకలు రాళ్ళు విసరివేత

ముజఫర్‌పూర్, ఏప్రిల్ 12

దాదాపు వందమంది పదిరౌడీ మూక ఇక్కడ నిన్న కాంగ్రెస్ ఎన్నికల సభ జరుగగా రాళ్ళు ఇటుకలు వెల్లడంతో సభను భగ్నంచేయడంలో కృతకృత్యులైనారు. ఇటుకలు వెల్లడంతో రాష్ట్ర రెవెన్యూమంత్రి మహేశ్ ప్రసాద్ నిన్నటికు గాయాలు తగిలినవి. కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి జగజీవన్‌రామ్ సెక్యూరిటీ ఆఫీసర్‌కు గాయాలుతగిలి రక్తము కారింది. ఈ సమావేశానికి కేంద్ర కమ్యూనికేషన్సు మంత్రి జగజీవన్ రామ్ కేంద్ర ఉప ఆర్థికమంత్రి కాలరామ్ భగత్ రాష్ట్రమంత్రులు దీప్ నారాయణసింగ్, కృష్ణవల్లభ్ సహాయ, మహేశ్ ప్రసాద్‌సింగ్ వీరేంద్ర పటేల్ పండిత్ రామేంద్రమిశ్రా ఎం ఎల్. ఏ. బిహార్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు హాజరయిఉండిరి.

రౌడీలు గోలచేస్తున్నా లక్ష్యము చేయక జగజీవన్‌రామ్ కాంగ్రెసు దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చి ప్రజల సంక్షేమానికి కృషిచేస్తున్నదని ప్రసంగించ ప్రారంభించగా సభలో కేకలు అరుపులు ఇంకా పెరిగినవి. జగజీవన్ ప్రతిపక్షాలవారు గురిజాలవంపి సభను చెదరగొట్టమన్నారని విమర్శించారు. స్వతంత్రపార్టీ ధనికులపార్టీఅనియనడం దేశాన్ని ఒకశతాబ్దం వెనక్కుతీసుకోపోతదన్నదనియన్నారు. దీనితో గోలమరింతగా పెరిగింది క్రమ్ముళాట ప్రారంభమైంది. పోలీసులు వచ్చి తోక్యం కల్పించుకోవలసివచ్చింది.

తొలుత పల్లికూతలు కుక్కకూతలు చేస్తూ సభను గోలపరుస్తున్నా బిహార్ ప్లానింగ్ మంత్రి కృష్ణవల్లభ్ సహాయ మాట్లాడుతూ కాంగ్రెసు కే ఓటు వేయాలని ప్రజల కోరారు. ఈ ఉప ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల గెలిపించాలన్నారు- మహేశ్ ప్రసాదు సభను ఆదుపులోకి తేవడంగా ఇంకా గోల పెరిగింది. దీనితో సభ ఎత్తివేసినటుల ప్రకటించబడింది.

పోలీసులు ఈ సందర్భంగా బందురుని అరెస్టు చేశారట.

మానసిక ఆరోగ్యానికై రు. 10 లక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

మూడవ ప్రణాళికలో మానసిక ఆరోగ్యానికై కేటాయించబడిన పదిలక్షలరూపాయలు ఇంతవరకునిలోగింపు కొనబడలేదని తెలుస్తున్నది- కేంద్రంఇచ్చే ఈ సహాయము క్రింద ఏ రాష్ట్రప్రభుత్వమూ ఇంతవరకు ఒక స్కీమునుగూడా ప్రతిపాదించలేదు.

బ్లాక్ రక్షణ కమిటీల అధ్యక్షుల మహాసభ

నల్లగొండ, ఏప్రిల్ 12

బ్లాక్ రక్షణ సమితుల అధ్యక్షులు బ్లాకు అభివృద్ధి అధికారులు, విస్తరణాధికారులు, జిల్లా అధికారుల సంయుక్తసమావేశ నల్లగొండ జిల్లా కలెక్టరు శ్రీఅల్లాయార్ ఖాన్ అధ్యక్షతన యిటీవల యిక్కడ జరిగింది. నల్లగొండజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి ఎస్. రెడ్డి సభలో ప్రసంగిస్తూ రక్షణనిధి సేకరణకై ప్రజలు చూపిన ఉత్సాహాన్ని గ్రామీణ కాలంటీర్ దళాల స్కీం అమలుకు చూపెడుతూ అది ఆయువదం కాగలదన్న అభిప్రాయాన్ని వెల్లడించారు.

గుడివాడలో శ్రీరామ్ వీర బ్రహ్మ కవి జన్మదినోత్సవము

గుడివాడ, ఏప్రిల్ 12

ఈనెల 7వతేదీసాయంత్రం లోకల్ లైబ్రరీ ఆధ్వర్యంలో లైబ్రరీలో పామర్రు శాంతిస్వామ్యసమాజం ఆధ్వర్యమున ఆంధ్రభాషా కవితపిత, కవిరత్న సమాధ్యాపకాధ్యక్షులు శ్రీ శ్రీరాం వీరబ్రహ్మకవిగారి 79 వ జన్మదినోత్సవము జరిగింది.

డాక్టరు శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షతవహించారు. శ్రీ కోడూరు శ్రీరాములు దైవప్రార్థన చేశారు. అధ్యక్షులు కవిగారి రచనలను గురించి ప్రసంగించారు.

సభ ఆయువదముగాఉనుగగోరుచు శ్రీయుతులు కొత్తపాటయ్య చౌదరి, జాస్తి వెంకటనరసయ్య, కాశీబాబుని పూర్ణమల్లి కార్జునుడు, చిర్రావూరు నాగభూషణాచార్యులు, కొండూరు వీరరాఘవాచార్యులు, బంగారు తమ్మయ్య, అవటపల్లి హనుమంతరావు గుర్రం వెంకటసుబ్బారామయ్యగార్లు పంపిన సందేశములను భారతీ సన్మాన సంఘ కార్యదర్శి శ్రీ కోగంటిబుర్లా మల్లికార్జునరావు చదివి సన్మాన పత్రమును చందన శాంబూలములను మాల్య వస్త్రములను కవిగారికి సమర్పించారు.

శ్రీయుతులు కేదం రామప్రభువు విన్నకోట మాధవరావు, కలకపూడి శ్రీనివాసం కవిగారిని కొనియాడారు. కవిగారు కృతజ్ఞతను తెలియజేశారు.

శ్రీ కోగంటిదుర్గామల్లికార్జునరావు భారతీ సన్మానసంఘం తరపున వందన సమర్పణ చేశారు.

శ్రీశైలదేవస్థాన బస్సుల జాతీయీకరణ

ఆర్థిక మంత్రి ప్రకటన పట్ల యాత్రికుల హర్షం

(మా- పి.)

కర్నూలు, ఏప్రిల్ 12

శ్రీశైలదేవస్థాన బస్సులను జాతీయము చేయకము కేదనిశాసనసభలో ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించడమువల్ల శ్రీశైల యాత్రికులు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము శ్రీశైలదేవస్థాన అభివృద్ధికి తోడ్పడినదని కూడా యాత్రికులు అన్నారు-

కోయిలకుంట్ల సమితి అధ్యక్షుని ఎన్నిక

కోయిలకుంట్ల పంచాయతీ సమితి అధ్యక్షుని ఎన్నిక ఈ నెల 22వ జరుగుతుందనికిల్లాకలెక్టరు ప్రకటించారు-

ఈ నెల 29వ కర్నూలు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

కర్నూలు పురపాలక సంఘ అధ్యక్షుని ఎన్నిక ఈ నెల 29వ జరుగుతుందని ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీ వీరారెడ్డి ప్రకటించారు.

ఇండోనేషియాలో చైనా అధ్యక్షుని పర్యటన

జకార్తా, ఏప్రిల్ 12

ఇండోనేషియాలో ఎనిమిది రోజుల అధికార పర్యటనకయి చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీ చైనా రిపబ్లిక్ అధ్యక్షులు లిషాన్‌చి నేడు విమానంలో ఇక్కడికి వచ్చారు.

పాకిస్తాన్ బుకాయింపు

చైనాతో ఒప్పందం కాశ్మీర్ పరిస్థితిని మార్చలేదట

న్యూయార్క్, ఏప్రిల్ 12

పాకిస్తాన్ తాను చైనాతో చేసుకున్న సరిహద్దు ఒప్పందము వల్ల కాశ్మీర్ పై భద్రతామండలి చేసిన తీర్మానాల ప్రాతిపదికకు ఏమీభంగము కలుగలేదని కొంతమేకాక ఇండియా-చైనా దురాక్రమణ ప్రతిఘటన సన్నాహాల చేతతో ఆదకులో పైన్యాన్ని పెంచుతుండటము వల్ల భద్రతామండలి కాశ్మీర్‌పై చేసిన తీర్మానానికి భంగం కలుగుతున్నదని పేర్కొంటున్నది.

సమితిలో పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి మహ్మద్ అఫరుల్లాఖాన్ భద్రతామండలి అధ్యక్షునికి వ్రాసిన లేఖలో పాకిస్తాన్-చైనాలో చేసుకున్న సరిహద్దు ఒప్పందమువల్ల ఇప్పటి వరకు ఉన్న అస్థితిశక్తిని దురభిప్రాయాలు పోయి సరిహద్దు ఎల్లలు నిర్ణయానికి దారితీస్తున్నదని ఈ ఒప్పందం శాంతికి దోహదకారి అని తెలిపారు. చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందముపై భారతదేశం భద్రతామండలికి వ్రాసిన లేఖకు సమాధానంగా అఫరుల్లాఖాన్ తమ ప్రభుత్వ లేఖను భద్రతామండలి అధ్యక్షునికి అందచేశారు.

అఫరుల్లాఖాన్ పాకిస్తాన్ వర్తకు సమర్థిస్తూ చైనాతోచేసుకున్న సరిహద్దు ఒప్పందమువల్ల పాక్ అక్రమిత జమ్మూ-కాశ్మీర్‌కు భద్రత పెరిగిందన్నారు. భారతదేశము పాక్-చైనా సరిహద్దు ఒప్పందానికి ఆక్షేపణతెలుపడము భూతో న్యాయమన్నారు. ఇండో-పాక్ ఇండో-చీన్ సంప్రదింపులకు భంగకరమని అన్నారు వీరు.

అంధ్రప్రదేశ్ కాంగ

టెండర్ నోటీసు నెం. 30

దిగువ సదాహరించిన పనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పి. డబ్ల్యు. డి. రైల్వేలు ఎమ్. ఇ. ఎస్. లో రిజిస్టరయినవున్న (ఎ) తరగతి కంట్రాక్టర్ల నుండి. ప్రాజెక్టు ఇంజినీర్ సింథిటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు హైద్రాబాద్-(ఆం. ప్ర.) వే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	కంట్రాక్టు అంచనా విలువ	డిపాజిట్ చేయ వలసిన మొత్తం	టెండర్ ఫారాలు అమ్మే తేదీ మరియు సమయం	టెండర్ ఫారాలు స్వీకరించే తేదీ మరియు సమయం	పని పూర్తి చేయవలసిన గడువు
కూకట్‌పల్లి వద్ద, సింథిటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు టౌన్‌షిప్ ప్రాంతంలో ఫీల్డ్ హాస్టల్‌కు లోపల ఇయటి నిటిసప్లయి మరియు కాని టరీ పనులు.	రు. 98,600/-	రు. 2960/-	రు. న.పై. 12.54	6 నెలలు

(1) టెండర్లు 6-5-1968 సా॥ 2-30 గం॥ వరకు తీసుకోబడును.

(2) టెండర్లు 6-5-1968 సా॥ 4-0 గం॥ లకు దిగువ సంకేతం చేసిన వారికే తెరువబడును.

(3) అంశముల షెడ్యూలుతోగల టెండర్ ఫారములు మరియు స్పెసిఫికేషనులు 16-4-68 నుండి 26-4-68 వరకు పనిరోజులలో ఉ॥ 10-0 నుండి సా॥ 2-30 వరకు అమ్మబడును. టెండర్ డాక్యుమెంట్ల ఖరీదు వాపసు యివ్వబడదు.

(4) ఇక్కంటాక్ట్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లనందగలిగిన కంట్రాక్టర్లుమాత్రమే యీ పనికి టెండరు చేయుటకు అర్హులు.

(5) ఎమ్. డి. ఎస్. ఎస్. ప్రకారం పనినిర్వహించవలెను.

(6) గెలుపొందిన టెండరుదారు పని పొందిన (7) రోజులలోపు ప్రాజెక్టు అధికారులచే నిర్ణయించబడిన ప్రకారం అగ్రిమెంటు బాండు వ్రాసి యివ్వవలెను.

(7) కోరబడిన డిపాజిట్ పైకం "ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్" పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైద్రాబాద్‌లో చెల్లించవలెను. పై వారిపేర డ్రాఫ్టుల ద్వారా కూడా చెల్లించవచ్చును. అయితే చెక్కులు అంగీకరించబడవు.

(8) కోరెయెడల కంట్రాక్టర్లు తమ రిజిస్ట్రేషన్ కాపీ చూపించవలెను.

(9) ఇయట ప్రదేశముల కంట్రాక్టర్లు టెండర్ డాక్యుమెంట్లు కోరే యెడల వారై వగడువులోపు పొందవలెను. పోస్టల్ రవాణాలలో జరిగే ఆలస్యమునకు యీ సంస్థ బాధ్యత వహించదు.

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ తరపున
తేది 5-4-1968
గాంధీభవన్
హైదరాబాద్-దక్కన్.
(ఆం. ప్ర.)

(టి. వీర్‌బాన్ రాయ్)
ప్రాజెక్టు ఇంజినీర్

ప్రకటన

నిజాంబాద్ కంటోన్మెంట్‌లో వృత్తులపైన మాత్రమే తెవిపన్ను విధించుటకు నిజాంబాద్ కంటోన్మెంట్ ప్రతిపాదనగలదు. ప్రజలకు సమాచారమునై ప్రతిపాదించబడిన పన్నువివరములు గల నోటీసును కంటోన్మెంట్ బోర్డు ఆఫీసు, కంటోన్మెంట్ అస్పత్రులు (1) పికెట్ (2) లోయర్‌పల్లి (3) తిర్మల్‌గిరి (4) కంటోన్మెంటు జనరల్ అస్పత్రి, లోతారం (5) జనరల్ మార్కెట్ లోతారం (7) ఎడ్వర్డ్ రీడింగ్‌రూమ్ మడ్‌పోర్టులయందు గల నోటీసుబోర్డులపై అంటించబడియున్నవి. సుజరించిన వ్యక్తి లేక వ్యక్తులు తన లేక తమ యొక్క అభ్యంతరములు లేక సలహాలను 6-5-68 లోపు అందుచుట్టు సంపవలెను. గడువులోపు వచ్చిన అభ్యంతరములు, సలహాలు కంటోన్మెంట్ బోర్డుచే పరిశీలించబడును.

(సం) ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్,
నిజాంబాద్,
8-4-1968

నిజాంబాద్ కంటోన్మెంట్,
(ఎస్. ఎస్. అహల్ వాలియ)

ప్రజల కోర్కెపై 14 తేదీ వరకు

ప్రతిరోజు సా॥ 6-30 కు ప్రదర్శనలు జరుపబడును.

నేడు, రేపు సా॥ 3-30 కు పిల్లలకు, నామీదళము వారికి తగ్గింపు రేట్లపై ప్రత్యేక మ్యాట్నీ ప్రదర్శనలు గలవు.

కనివిని ఎరుగని అత్యద్భుత ఇంద్రజాల ప్రదర్శనం

అమెరికన్ ఐంద్రజాలికునిచే ప్రదర్శించబడుచున్నది

జాన్ కల్వార్ట్

(JOHN CALVERT)

హైద్రాబాద్ ఎడ్యుకేషనల్ సొసైటి సమర్పించు అత్యుత్తమ ప్రదర్శనం

రవీంద్ర భారతి (నేషనల్ థియేటర్ యందు)

పబ్లిక్ గార్డెన్—హైద్రాబాద్.

రేట్లు: రు. 20/- 10/- 5/- 3/-

(Bahar)

ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు

జాతీయ రక్షణనిధి సహాయార్థమై గోషామహాల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌ల సవరించబడిన కార్యక్రమం దిగువ ఇవ్వడం జరిగింది.

18-4-68 ఇ. యం. ఇ. × ఎ. పి. పోలీసు

14-4-68 మోహన్ బాగన్ × ఎ. పి. పి.



హైద్రాబాద్-ఎ

ఆదివారం ఏప్రిల్ 14

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 అం॥వా॥, 6-45 భక్తి రంజని (విజయవాడ నుండిరిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె॥వా॥, 7-15 ప్రస్తుతాంశము, 7-30 సంగీతశ్రవణ, 7-30 అమరవాణి, 7-45 దొంధూ శాస్త్రి కుప్పూస్వామి: ఖయాల్, 8-00 అం॥వా॥, 8-15 దేశభక్తిపాటలు 8-30 సుబద్ధ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు, 9-00 బిస్మిల్లాఖాన్, 9-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-40 హిం॥వా॥, 1-50 తె॥వా॥, 2-00 ప్రాదేశిక్ సుగమసంగీత్, 2-10 ఉ॥వా॥, 2-20 జాలవినోదము, 3-00 రేడియో సంతప్త శబ్దచిత్రం, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-30 నగరవాణి, 7-00 తె॥వా॥, 7-15 మెహ్‌ఫిల్ షేర్ స్వీయకవిత(ఉర్దూ) రవిన్ సిద్దికీ, 7-30 హైద్రాబాద్ ఎ వరె, 8-00 చిత్ర సీమ, 8-30 ఢిల్లీనుండిరిలే, 8-40 దొంధూ శాస్త్రి కుప్పూస్వామి: ఖయాల్, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం॥వా॥, 9-15 ఉ॥వా॥, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 సుగమ సంగీత్, 10-00 దొంధూ శాస్త్రి కుప్పూస్వామి: ఖయాల్, 10-15 అం॥వా॥, 10-35 జాతీయరక్షణనూచన, ప్రసారసమాప్తి.

హైద్రాబాదు—బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వరె, 7-45 ప్రసార సమాప్తి.

49.20 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వరె, 8-30 మూతి పద్మజాకరావు, వి. వి. కనకదుర్గ వయొలిన్, ఎ. వెంకటేశ్వరరావు మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వరె, 2-10 శాస్త్రీయ సంగీతము, 2-30 హైద్రాబాద్ ఎ వరె, 4.00 ప్రసార సమాప్తి.

67.12 మీ (4930 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వరె, 6.30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె॥వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 మన కర్తవ్యము అంగారము వినోదం ప్రసంగము ఇవటూరి శ్యామలరావు, 7-45 వాద్య గోష్ఠి, 8.00 హైదరాబాద్ ఎ వరె, 9-15 ఆంగ్లంలో, 9-30 హైదరాబాద్ ఎ వరె, 10-00 సంగీతామృతం రామ్నాడ్ కృష్ణన్, 10.30 హైద్రాబాద్ ఎ వరె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుశోభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం॥వా॥, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె॥వా॥, 7-15 నేటి విశేషము, 7-30 సంగీత శ్రవణ, 7-30 అమరవాణి (హైద్రాబాద్ నుండిరిలే) 7-45 త్యాగరాజస్మృతి సమాహ్నాయం: వోలేటి వెంకటేశ్వర్లు, 8-00 అం॥వా॥, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 పాలపెల్లి, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 అల్లం కోటీశ్వరరావు గోటువాద్యం, 1-00 రంగవల్లి (హైద్రాబాద్ నుండి రిలే), 1-40 హిం॥వా॥, 1-50 తె॥వా॥, 2-00 జాతీయరక్షణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 రేడియో సంతప్త శబ్ద చిత్రం (హైద్రాబాద్ నుండి రిలే), 4 00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె॥వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7.30 డి. పళనిస్వామి, 8.30 ఢిల్లీ నుండి రిలే, 8-40 ఫిల్మ్ సంగీతము, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం॥వా॥, 9-15 అంగ్లంలో, 9-30 (ఢిల్లీ నుండి రిలే), 9-45 లలిత్ సంగీతం: ఎస్. గోపాలకృష్ణం, 10-00 అల్లం కోటీశ్వరరావు: గోటువాద్యం, 10-30 అం॥వా॥, 10-35 జాతీయ రక్షణ సూచన, ప్రసార సమాప్తి.

శాంతి అవసరాలకై అణుశక్తి అభివృద్ధిపై ఒప్పందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

అణుశక్తి శాంతియుత వినియోగం మరియు పరస్పరం సహకరించుకొనేందుకు ఇండియా - పోలెండ్‌లు ఒక ఒప్పందాన్ని చేసుకున్నవి.

ప్రస్తుతాంశం:-

చైనాలో మేధావుల స్థితి

చైనాలో ఇప్పటి పాయాంను గురించి ఒక్క విషయం మాత్రం తెలుసుకోవాలని నాకు ఎప్పుడూ అనిపిస్తూ ఉంటుంది-అక్కడి మేధావులూ, కావుకులూ రచయితలు, చిత్రకారులూ, విజ్ఞానవేత్తలూ, తత్వవేత్తలూ అంతా తమకు తోచినవిధంగా పనిచేసుకో డానికి ఒప్పుకొని అధికారులతో ఎలా కాలం గడుపుకు వస్తున్నారో తెలుసుకోవాలన్నదే నాకుతూహలం-ఇందుకు కారణం ఒక్కటే- మేధావులయిన వారు క్రమశిక్షణకు లొంగరు సాధారణముగా. ఏ దేశంలో అయినా కానివ్వండి రచనలయినవారు తమకు ఇష్టం వచ్చిన దేనినయినా రాసేవిధంగా అధికారాన్ని తమకు తామే వహిస్తారు. మనదేశంలోని రచయితల పత్రికా ప్రతినిధుల విషయమే తీసుకోండి. మన పత్రికలలో ప్రభుత్వాన్ని గురించిన అనేక విమర్శలు కనబడతాయి, వాటన్నిటిని సహించి ఊరుకోవలసిందే కాని ప్రభుత్వానికి గత్యంతరం లేదు-

మరి చైనాలో రచయితలను ప్రభుత్వం ఏవిధంగా లొంగదీసుకుంది అని. నాకు చైనా భాష చదవటం రాదు. సమకాలీన చైనా రచయితలలో ఇద్దరేక్కడ్డరి పుస్తకాలతోనాకు పరిచయం ఉంది. వాళ్ళద్దరూ ఇంగ్లీషులోనే రచనలుచేస్తారు.ఒకరు లిన్ యూటాంగ్. మరొకరు హోన్ సూయిన్. వీరిలో లిన్ యూటాంగ్ ఇప్పటి చైనా ప్రభుత్వాన్ని ఎంతో విశదంగా విమర్శిస్తారు. స్వయంగా కొరి వెళ్ళి అమెరికాలో అజ్ఞాతవాసంలో కాలం గడుపుతున్నారు. ఇక మిస్. హోన్ సుయిన్ ఉండటం సింగపూర్ దగ్గర. అయితే తరుచు చైనా వెళ్ళివస్తూ ఉంటుంది. మొత్తంమీద చైనా ప్రభువులకి ఆమె అంటే గిట్టకపోవడం అన్నది లేదు. ఆమె కాను రచించిన ఒకానొక నవలలో చెపుతుంది 1949. 1950 సంవత్సరాలలో కమ్యూనిస్టులు చైనాలో అధికారంలోకి వచ్చినప్పుడు కొందరు రచయితలు చైనాలోని అక్కడి హాయాంకే సిద్ధపడి ఎందుకుగాను ఉండిపోయిందేమ- చైనాలోని మేధావులలో ప్రఖ్యాతి చెందినవారు, నిజాయితీగలవారు అనేకమంది చైనాలోనే ఉండిపోవడానికి నిశ్చయించుకున్నారు. అందువల్ల తమ వ్యక్తిస్వాతంత్ర్యానికి హానికలుగుతుందని తెలుసు. కాని వాటిని పనులకోడానికి సిద్ధపడ్డారు. విరికికనరంవల్లకాదు, ఏయెరడు ఆగోడుగు పట్టాలనే ఉద్దేశంతో కాదు వారలాచేసింది. వారికి చైనా ప్రజలంటే అపారమయిన ప్రేమను, అభిమానం. దేశానికి తమ అవసరం ఉన్నదనీ, కనక దేశాన్ని విడిచి వెళ్ళిపోకూడదనీ వారు తీర్మానించుకున్నారు అని ప్రాసింది మిస్. హోన్ సూయిన్.

కాగానే ఉంది. చైనాలోని మేధావులు ఏది ఏమయినా ఇప్పటి ప్రభువులతోనే సరిపెట్టుకుని ఉండిపోవాలని ఎందుకుగాను నిశ్చయించుకున్నారో దీనివిలిట్టి తెలుస్తున్నదనుకోండి. కాని, ఆలాంటివారి పరిస్థితి ఏమయింది అని. కొద్ది కాలానికే వారిలో ఒకవిధమయిన తపన బయలుదేరింది ప్రభుత్వాన్ని విమర్శించారు. ఫలితంగా చాలామంది జైళ్ళకు వెళ్ళారు. మిగతావారు మౌనం వహించారు- కాను పొరపాటు చేసినట్టు ప్రభుత్వంగహించింది. ప్రభుత్వాన్ని విమర్శించే వారిని దండించకుండా ఉంటూ 1957 లో ఒక ప్రకటన చేసింది. కాని, వారన్న ప్రకారం జరగలేదు. విమర్శ అంటూ జరిగిన వెంటనే వారిని హింసపెట్టడం కూడా మొదలయింది- ఎదురు తిరిగిన రచయితలను పట్టి జైలు బుర్రెలను జాళనం చేయడం సిద్ధాంత బోధనయదము ప్రారంభించారు- ఈ నూరి పోసిన సిద్ధాంతాలు మూలముగా మారిన వారిని. మారినట్టు నటించిన వారిని ఉద్యోగాలూ, హోదాలూ ఇచ్చి గౌరవించారు- మొండితెత్తిన వారిని మళ్ళీ జైలుకు పంపారు మరి కొంతకాలం సిద్ధాంతాలను నూరిపోయడానికని-

దీనితో మరోసారి చైనా ప్రభుత్వానికి మేధావులన హాయ సహకారాలు లభించకుండా పోయినట్టే వారితో ప్రమేయము లేకుండా పనిగడపడం అని మరోసారి ప్రభుత్వానికి తోచింది. దేశ పునర్నిర్మాణ కార్యక్రమ లో తోడ్పడవలసిందిగా ప్రధానమంత్రి శ్రీ చౌఎన్ లై క్రిందటి ఏప్రిల్‌లో రచయితలకీ, విజ్ఞానవేత్తలకీ విజ్ఞప్తి చేశారు- భావప్రకటనా స్వాతంత్ర్యం ఇస్తామని మేధావులందరికీ చైనా అధ్యక్షుడు శ్రీ లియొషావ్ చి స్వయముగా హామీ యిచ్చారు- కాని, వెనకటి అనుభవాన్ని పురస్కరించుకొని మేధావులందరికీ జ్ఞానోదయమయింది- ఈ హామీలను వారు ఎంతమాత్రం నమ్మలేదు. ప్రభుత్వంలో పైపకూర్చున్న పెద్దలు చక్కటి తియ్యటి మాటలే చెబుతారు. కాని వారికంది కాబేదారులుమాత్రం అధికారులు చెప్పినట్టు నడుచుకోని వారిని కించిపరచడం, హింసలపాలు చేయటం ప్రారంభించారు. ఈ సందర్భంలో ఒకానొక ఆర్థిక శాస్త్రవేత్త విషయంలో జరిగిన ఘటన గుర్తుకు వస్తుంది. ఆయన ఒకానొక కళ్ళమేదేశంలో ఒకవాణిజ్య సంస్థకు ఉత్తరం వ్రాశారు. మామూలుగా మనందరి మోస్తరే "ప్రియమైన ఫలానావారికి అటూ ఉత్తర ప్రారంభించి ఇట్లు మీ విధేయుడు ఫలాన"అంటూ ముగించారు. పెట్టు బడిదారీ సంఘం కు చెందిన ఒకరిట్లు "ప్రియమైన" వంటి ప్రేమ సూచక పదాన్ని వాడందుకూ, సామ్రాజ్యవాదుల సంస్థ ఒకదానిని విధేయతతో పేర్కొనడానికి సిద్ధపడినందుకూ పాపం ఆ ఆర్థికశాస్త్రవేత్తను ముందలించారు. ఆయనపట్ల అశిక్షణ తెలిపారు చైనా ప్రభువులు. మనిషిస్థితి ఇలా ఉన్నప్పుడు కలం మూసివేసి ఏమీ వ్రాయకుండా విరాకరించి కూర్చోడం కంటె రచయిత అయినవాడు ఏమి చేయగలడో చెప్పండి.

శ్రీ ఖుష్వంత్ సింగ్

చిక్కడపల్లిలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవములు

హైద్రాబాద్, ఏప్రిల్ 12

చిక్కడపల్లిలో శ్రీ వెంకటేశ్వర దేవాలయమున తెనుగుగా నున్న శ్రీ బెల్లంగం పాపయ్యగారి ధర్మశాలమీద వెలకొల్పబడిన కళ్యాణమండపమందు ముప్పైన మూడవ సంవత్సరముగా ఈ శోభకృతునామ సంవత్సరపు శ్రీ సీతారామ కళ్యాణమహోత్సవములు శ్రీ రామ కళాసమితి ఆధ్వర్యమున కడు వైభవోపేతముగా జరిగినవి. ఈ కళ్యాణ మహోత్సవములు 2-4-68 బుధవారము మొదలుకొని 6-4-68 గురువారము వరకు జరుపబడినవి.

మొదటిరోజగు 2-4-68 మంగళ వారముపాటి ఉదయం 10-30 గంటలకు కలశస్థాపన చేయబడినది. శ్రీ పుమ్మెళ్ళల లక్ష్మీనారాయణప్రసాదు (ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు)గారిచే 11-27 గంటలకు మిధునలగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ సీతారామకళ్యాణము కన్నుల పండువుగా మంగళ వాద్యములతో జరిగినది.

కళ్యాణమునకు చాల మంది పురప్రముఖులు వచ్చి తీర్థప్రసాదములను స్వీకరించిరి-

సాయంత్రము 6-30 గంటలకు జ్యోతిర్విద్వాన్ శ్రీ తాడేపల్లి సుబ్బయ్యశాస్త్రి గారిచే వేద ప్రవచనము చేయబడినది. వాతావరణము అనుకూలముగా లేనందువలన యికర కార్యక్రమములన్నియు నిలిపివేయబడినవి.

రెండవరోజు (3-4-68) సాయంత్రము 6-30 గంటలకు వీణ కచేరి జరిగినది. శ్రీ కూచిభొట్ల సత్యనారాయణ శాస్త్రిగారి వేద ప్రవచనముతో కుమారి పి. కుసుమ వీణకచేరి ప్రారంభింపబడినది. కాపోద్దీపన గాయక శిఖామణి శ్రీ పర్వతసేని వీరయ్య చౌదరిగారు ఈ కచేరికి ప్రారంభకులు.

కుమారి పి. కుసుమ సుప్రసిద్ధ సంగీత విద్వాంసురాలు,సంగీతభూషణ (అణ్ణామలై యూనివర్సిటీ) శ్రీ తుపర వాగరాజుగారి శిష్యురాలు. ఈ వీణ కచేరికి మృదంగ విద్వాన్ శ్రీ యస్. వి. శర్మగారు మృదంగము వాయించిరి.

కుమారి కుసుమ సమారు రెండు గంటలు ప్రేక్షకులందరిని తన వీణా వాద్యముతో ఆనంద పరవశులను చేసెను.

కుమారి యొక్క వీణా వాద్య నైపుణ్యము ఆమె యొక్క అభిమన్నితమైన, శాస్త్రీయమైన సువాదమును ప్రేక్షకులందరు కొనియాడిరి.

ఈవీణకచేరి తర్వాత 8.30 గంటలకు శ్రీమతి రాజ్యలక్ష్మి బృందం (ఆలిండియా రేడియో ఆర్టిస్టు)గారి గాత్ర కచేరి ఏర్పాటు చేయబడినది. సుప్రసిద్ధ సంగీత విద్వాంసులగు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారి ప్రియ శిష్యురాలును ఆకాశవాణి, హైదరాబాదు స్టాఫ్ ఆర్టిస్టువగు కుమారి వి.వి.కనకదుర్గ, వయొలిన్, మృదంగ విద్వాన్ శ్రీ యస్. వి. శర్మగారు మృదంగముతో కచేరి సుమారు 2-30 గంటలవరకు జరిగినది. సభకు చాల మంది కళాకారులు సంగీతజ్ఞులు సంగీతాభిమానులు మొదలు భాగవతావలెందరో వచ్చిరి. శ్రీమతి జానకిగారి కర్తవ్యమగుపాట, పాటకు వన్నె పెట్టు కుమారి కనకదుర్గగారి వైలెన్ వాదము, యీయిద్దరును చక్కగా అనుసరించు శ్రీ శర్మగారి మృదంగము ప్రేక్షకుల వందరిని తన్మయులు చేసెనను అతిశయోక్తి కాదు.

సంగీత వియులును రికార్డు ఆర్కెస్ట్రా టు నిర్వహకులు శ్రీ కలకలాలమ వెంకటాస్వామయ్యగారు సభనుముగిరించు ముందు ప్రసంగించిరి. శ్రీ రామకళా సమితి నిర్వాహకుడు ఎ. శ్రీ రామచంద్రమూర్తి బి.కాం.యల్.యల్.బి. శ్రీ వెంకటాస్వామయ్యగారిసలహాను పాటించి ప్రతివెల కచేరీలు జరుపుటకు ప్రయత్నించగలవని చెప్పెను, వందన సమర్పణముతో కార్యక్రమము ముగిసినది.

మూడవరోజున (4-4-68) సాయంత్రము 6-30 గంటలకు శ్రీ కాని వెంకటసోమయాజి గారిచే భక్తిని గురించి భాగవత ప్రసంగము ఏర్పాటు చేయబడినది. శ్రీ శిష్టా రామశాస్త్రి గారి వేదప్రవచనముతో కచేరి ప్రారంభింపబడినది రాత్రి 8-30 గంటలకు. శ్రీ సుమతి మాలతి పద్మజాకరావు గారి గాత్రకచేరికి సంగీత విద్వాన్ శ్రీ ఆకెళ్ళ మల్లికార్జునశర్మగారు (ప్రభుత్వ సంగీతకళాశాల వయొలిన్ అధ్యాపకులు) వయొలిన్, (సంగీత భూషణ అణ్ణామలై) శ్రీ ఉదరనాగరాజుగారు (హైదరాబాదులో ప్రభుత్వ సంగీత కళాశాల సంగీత అధ్యాపకులు) మృదంగము వాయించిరి.

ఆఖిలాంధ్రగాయక పరిషత్ కార్యకర్తలు, సంగీత విద్వాంసులగు శ్రీ కాబు వి. ఆంజనేయులుగారు వాగరాజు గారి మృదంగ వాద్యమునకు ప్రశంసాత్మకముగా ఒక గ్లాసును, ఆలిండియా రేడియో ఆడిషన్ బోర్డు సభ్యులు సుప్రసిద్ధ మృదంగ విద్వాంసులు మార్దంగిక శిరోమణి వాద్యాది విదుషీమణులగు శ్రీ కోలంక వెంకటాస్వామిగారిచేత బహూకరించిరి. శ్రీ వాగరాజు గారికి యింకను చాలా మంది చాల బహుమానములు నందజేసిరి.

ఈ పదాది కార్యక్రమములలో తమ హృదయపూర్వక సంపూర్ణ సహకారమునందిచ్చి ఉత్సవమును జయప్రదము గావించినందులకు కళాకారులందరికి సమితిపక్షమున నిర్వాహకుడు శ్రీ ఎ. శ్రీ రామచంద్రమూర్తి బి.కాం.యల్.యల్.బి కృతజ్ఞతలను తెలిపారు. కళాకారులందరిని శక్త్యానుసారము యథోచితముగ సత్కరించి వారికి తగురీతి సత్కారములనుజేయలేనందులకు కార్యనిర్వాహక వర్గము తరపున, ప్రజల పక్షమున నిర్వాహకుడు అసంతృప్తిని తెలియజేసెను.

ఈసంవత్సరము తమ భూరి విరాళమిచ్చి సహకరించిన శ్రీ చోడిశెట్టి వీరాస్వామి (బొల్లారికాయ వర్తకులు-ఉస్మాన్ గంజ్-హైదరాబాదు) గారిని సమితిపక్షమున అభినందించారు.

ఆచార్య వినోబాభావేకు లభించిన గ్రామదాన "గ్రామాలు"

ఇందోర్, ఏప్రిల్ 12

ఆచార్య వినోబాభావేకు సర్వోదయ బెంగాల్‌లో జరిపిన పాదయాత్రలో 101 గ్రామాలు "గ్రామదానం"గా అభించాయి. వీనిలో 47 గ్రామాలు ఒక బుర్ద్వాన్ జిల్లాలో అభించాయి.

యు.ఎస్. విమాన ప్రమాదం

టాలిస్ విమాన స్థావరం కాలిఫోర్నియా, ఏప్రిల్ 12

అమెరికన్ బి-128 జెట్ సామాను వాహక విమానం ఇక్కడికిసమీపంలో కూలివడటంవల్ల దానిలోగల 9 మంది వైమానిక సిబ్బంది చనిపోయారు. ఈవిమానం గంటసేపు తగులబడిపూర్తిగా కాలిపోయింది. ఈవిమానం దిగడానికి ప్రయత్నించుటకు ముందే దానిలో మంటలు రగల్కొన్నాయట.

కాంగ్రెస్ అధ్యక్షుని పర్యటన

హైద్రాబాదు, ఏప్రిల్ 12

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య మొన్న యిక్కడకు వచ్చిన సందర్భంలో విమానాశ్రమంలో ఆయనకు స్వాగతమిచ్చిన ప్రముఖులలో శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణ వల్లూరి బసవరాజు, నిడదవోలు రంగారెడ్డి, రాజమల్లు కృష్ణమూర్తి, పెమ్మరాజు వెంకట్రావు, జాళ్ళాకారావు ప్రభృతులు కలరు. ఇదేవిమానంలో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య కూడా వచ్చారు.

బడ్జెట్, జిగిత్యాల నియోజక వర్గాలలో ఎన్నికల పర్యటనకు వెళ్లుతున్న కాంగ్రెసు అధ్యక్షుని వెంట రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు కూడ వుంటారు. కాంగ్రెస్ అధ్యక్షుని పర్యటన కార్యక్రమం యీ క్రింది విధముగా సవరించ బడినది. ఆయన యీ నెల 18వ తేది ఉదయానికి ఏలూరు చేరి పేటపాడులో జరిగే సభ్యుల సభకు హాజరవుతారు.

మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ కాసురాజు కామరాజ్ సభకు అధ్యక్షత వహిస్తారు- కాకినాడలోని తూర్పు గోదావరి జిల్లా కార్యాలయానికి చెందిన కళావెంకటావు భవనానికి శ్రీ దామోదరం సంజీవయ్య యీ నెల 15వ ప్రారంభోత్సవం చేస్తారు.

కర్తవ్యమగుపాట, పాటకు వన్నె పెట్టు కుమారి కనకదుర్గగారి వైలెన్ వాదము, యీయిద్దరును చక్కగా అనుసరించు శ్రీ శర్మగారి మృదంగము ప్రేక్షకుల వందరిని తన్మయులు చేసెనను అతిశయోక్తి కాదు.

సంగీత వియులును రికార్డు ఆర్కెస్ట్రా టు నిర్వహకులు శ్రీ కలకలాలమ వెంకటాస్వామయ్యగారు సభనుముగిరించు ముందు ప్రసంగించిరి. శ్రీ రామకళా సమితి నిర్వాహకుడు ఎ. శ్రీ రామచంద్రమూర్తి బి.కాం.యల్.యల్.బి. శ్రీ వెంకటాస్వామయ్యగారిసలహాను పాటించి ప్రతివెల కచేరీలు జరుపుటకు ప్రయత్నించగలవని చెప్పెను, వందన సమర్పణముతో కార్యక్రమము ముగిసినది.

మూడవరోజున (4-4-68) సాయంత్రము 6-30 గంటలకు శ్రీ కాని వెంకటసోమయాజి గారిచే భక్తిని గురించి భాగవత ప్రసంగము ఏర్పాటు చేయబడినది. శ్రీ శిష్టా రామశాస్త్రి గారి వేదప్రవచనముతో కచేరి ప్రారంభింపబడినది రాత్రి 8-30 గంటలకు. శ్రీ సుమతి మాలతి పద్మజాకరావు గారి గాత్రకచేరికి సంగీత విద్వాన్ శ్రీ ఆకెళ్ళ మల్లికార్జునశర్మగారు (ప్రభుత్వ సంగీతకళాశాల వయొలిన్ అధ్యాపకులు) వయొలిన్, (సంగీత భూషణ అణ్ణామలై) శ్రీ ఉదరనాగరాజుగారు (హైదరాబాదులో ప్రభుత్వ సంగీత కళాశాల సంగీత అధ్యాపకులు) మృదంగము వాయించిరి.

ఆఖిలాంధ్రగాయక పరిషత్ కార్యకర్తలు, సంగీత విద్వాంసులగు శ్రీ కాబు వి. ఆంజనేయులుగారు వాగరాజు గారి మృదంగ వాద్యమునకు ప్రశంసాత్మకముగా ఒక గ్లాసును, ఆలిండియా రేడియో ఆడిషన్ బోర్డు సభ్యులు సుప్రసిద్ధ మృదంగ విద్వాంసులు మార్దంగిక శిరోమణి వాద్యాది విదుషీమణులగు శ్రీ కోలంక వెంకటాస్వామిగారిచేత బహూకరించిరి. శ్రీ వాగరాజు గారికి యింకను చాలా మంది చాల బహుమానములు నందజేసిరి.

ఈ పదాది కార్యక్రమములలో తమ హృదయపూర్వక సంపూర్ణ సహకారమునందిచ్చి ఉత్సవమును జయప్రదము గావించినందులకు కళాకారులందరికి సమితిపక్షమున నిర్వాహకుడు శ్రీ ఎ. శ్రీ రామచంద్రమూర్తి బి.కాం.యల్.యల్.బి కృతజ్ఞతలను తెలిపారు. కళాకారులందరిని శక్త్యానుసారము యథోచితముగ సత్కరించి వారికి తగురీతి సత్కారములనుజేయలేనందులకు కార్యనిర్వాహక వర్గము తరపున, ప్రజల పక్షమున నిర్వాహకుడు అసంతృప్తిని తెలియజేసెను.

ఈసంవత్సరము తమ భూరి విరాళమిచ్చి సహకరించిన శ్రీ చోడిశెట్టి వీరాస్వామి (బొల్లారికాయ వర్తకులు-ఉస్మాన్ గంజ్-హైదరాబాదు) గారిని సమితిపక్షమున అభినందించారు.

'V' చిహ్నాలు

మీ విజయ శాంతికు సంకేతం "V" చిహ్నం.

ఎల్లప్పుడూ ఒకటి ధరించండి

వెల ఒక రూపాయి మాత్రమే.

జిల్లాలలో కలెక్టర్లూ, జంటనగరాలలో హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ వీటి విక్రయానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

స. పా. సం. శా. ఆం. ప్ర.

ఇల్లు అమ్మకము

హైద్రాబాద్, కుత్బీగూడలో గల ఇల్లు అమ్మకమునకు సిద్ధంగా వున్నది. స్థలవైశాల్యం: 888 చ. గ. వెల రు: 22.000/- లేక దాదాపుగావుండును. భాగీగా స్వాధీనపరుచబడును.

వ్యక్తిగతముగా మాతో సంప్రదించండి:

శుక్రవారములు తప్ప: ప్రతిరోజు సా॥ 5-00, 6-00 మధ్యన

సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్
లిబర్టీరోడ్, హిమాయత్‌నగర్ పోస్టాఫీసుఎదుట,
హైద్రాబాద్-(ఆం. ప్ర.)
ఫోన్: 25848.

నేడే 100 వ రోజు...!

ఈగల్ ఫిల్మ్స్

"ప్రొఫెసర్"

(ఈస్ట్‌మన్ కలర్)

రాయల్-హైద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

3 వ వారం

లలితా శివజ్యోతి ఫిల్మ్స్ వారి: లవకుశ (తెలుగు)

(సంపూర్ణ గేవాకలర్ చిత్రం.)

కా॥ ఎన్. టి. రామారావు, అంజలిద

నగరకార్పొరేషన్‌చే 2 కోట్ల ఋణసేకరణ నిశ్చయం

హైదరాబాద్, ఏప్రిల్ 12

అంటు పగరాలలో పారిశుద్ధ్యాభివృద్ధి కల్పన నిమిత్తము 2 కోట్ల పరిమిత ప్రజాఋణము సేకరించాలని హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘము నిర్ణయించింది.

శ్రీ బదారసీలాల్ గుప్త సమావేశానికి అధ్యక్షత వహించారు.

వీలున్నంత త్వరలో ఋణము సంపాదించడానికి వీలుగా ప్రభుత్వముతో సంప్రదించాల్సిందని కమిషనర్‌ను స్థాయీసంఘము కోరింది.

చూచి ఆనందించండి

నసీర్ హుసేన్ ఫిల్మ్స్ సమర్పించు:

జబ్ ప్యార్ కిసీసే హోతాహై

సంగీతం: శంకర్-జైకిషన్

తా: దేవానంద్, ఆషాపరేఖ్, రాజేంద్రనాథ్, సులోచన.

జి యా

మల్లేపల్లి, హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

గృహస్థి

అత్యద్భుతసాహసోపేతమైన కుటుంబ గాథాచిత్రము

జెమినీ పిక్చర్స్

ప్యాలెస్- హైదరాబాద్

అజంతా- సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

నిర్మాత: ఎస్. ఎస్. వాసన్

దర్శకత్వం: కిషోర్ సాహు

పాటలు: శకీల్ సంగీతం: రవి

ముఖ్యమైన జిల్లా కేంద్రములలో కూడా పడుతున్నది.

నేటి రాత్రి నేటి రాత్రి

ఎ. వి. ఎమ్స్: భూకైలాస్ (కొత్తప్రింటు)

తా: నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, జమున, ఎస్. వి. రంగారావు, నరేష్.

కమల్- చాదర్‌ఘాట్, హైదరాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30.

నేడే చూడండి! నేడే చూడండి!

భాస్కర్ ప్రొడక్షన్స్: "బ్రతుకు తెరువు" (తెలుగు) (కొత్తప్రింటు)

తా: నాగేశ్వరరావు, ఎన్. వి. రంగారావు, సావిత్రి, సూర్యకాంతం.

సాగర్ టాకీస్- హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

—పాడి విడుదల

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రతి పన్నెండేళ్ళకు ప్రేక్షకులకే అద్భుతముగా పొగడబడుతున్నది.

ఎ. కె. నడియద్‌వాల సమర్పించు పుష్పపిక్చర్స్:

తాజ్ మహల్ (ఈస్ట్‌మన్ కలర్)

తా: బీనారాయ్, ప్రదీప్‌కుమార్, రహమాన్, జీవన్, వీణ, తాలం, ముంతాజ్, మిర్జాముర్రఫ్, హెలెన్, మీనాకుమారి.

దర్శకత్వం: ఎమ్. సాదిక్. పాటలు: సాహిర్. సంగీతం: రోషన్.

ప్రభాత్ & అలంకార్

నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

మీ సీటును వగలు 11-00 మొదలు 1-00 వరకు మరియు మామూలు ఆటల సమయాలలోను రెండు థియేటర్లలో ముందుగా బుక్ చేసుకోండి.

స్టేటు - ఔరంగాబాద్



—విజయ రిలీజ్.

ఆసియా దేశాల ఆర్థికాభివృద్ధి

వ్యవసాయోత్పత్తుల ధరల స్థిరీకరణకై వివిధ దేశాల కృషి

ఆసియా దేశాలలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మార్పుచెందుతూనే ఉంది-అయితే ఈ మార్పు నెమ్మదినెమ్మదిగా జరుగుతూంది, యునైటెడ్ నేషన్స్‌కు చెందిన ప్రత్యేక నిపుణుల సంఘాలు ఏకీకృత తయారుచేసే నివేదికలను బట్టి జరుగుతూన్న అభివృద్ధిని గురించి తెలుసుకోవచ్చు. కాని, ఈ అభివృద్ధి గమనం మాత్రం మందకొడిగా ఉంటున్నదన్న సంగతి కూడా ఈ నివేదికలవల్ల బోధపడుతుంది-ఆయా దేశాల ప్రయత్నలోపం ఇందుకు కారణం కాదు-నిజానికి కారత దేశంవంటి కొన్ని దేశాలలో అభివృద్ధి సాధనలోపం నిరంతరం కృషి జరుగుతూనే ఉంది. అయినప్పటికీ ఈ దేశాలలో తక్కువస్థాయిలో ఫలితాలు సాధించలేకపోతున్నారూ అంటే అందుకు కారణం వ్యవసాయం, అక్కడ వ్యవసాయమనేది సామాజిక, ఆర్థిక వ్యవస్థలోనూ, వ్యక్తిగతంగానూ మొత్తం సమాజపరంగానూ అనుబంధాలలో ఉన్న అలవాట్లతోనూ, ఆచారాలతోనూ, కొన్ని కొన్ని వర్గాల వ్యక్తిగత ప్రయోజనాలతోనూ ముడిపడి ఉంటున్నది-

వ్యవసాయానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడం అంత సులభమయిన పనికాదు. అయితే ఈ పరిస్థితి కేవలం ఆసియా, ఆఫ్రికా దేశాలకు మాత్రమే పరిమితమైనది కాదు- సోవియట్ యూనియన్‌లో వ్యవసాయ రంగంలో సాధించిన ఫలితాలు ప్రణాళికా లక్ష్యాలకంటే వెనకబడే ఉంటున్నాయి- పైగా లో వ్యవసాయోత్పత్తి గడించినమూడేళ్ళలోనూ ఆయా టికాయేడు పడిపోతూ ఉంది- ఫలితముగా ఆర్థికాభివృద్ధి ప్రణాళికలో పెద్ద పర్దుకాట్లు చేయవలసిన అవసరం ఏర్పడింది- పరిశ్రమల విషయములో గమనముగా అభివృద్ధి సాధించాలనుకుని చేసుకున్న పథకం విఫలం కావడంతో మళ్ళీ వ్యవసాయ రంగానికే ప్రాధాన్యం అప్పగించింది-

ఆసియా ఆఫ్రికా దేశాలలో ప్రధానమయిన సమస్య ఒకటి ఉంది. ముఖ్యమయిన పంటలకు ఆయాతత్పత్తి దారులకి నిలకడగా ఉండే, సరిపడుతుంది ధర లభించేటట్లు చూడడం ఎలాగా అని, ఆసియాలోని అనేక దేశాల ఆర్థిక వ్యవస్థ యాకత్తూవ్యవసాయ ఫలసాయాలు ఏ ఒకటి రెండిటి పైననో ఆధారపడి ఉంటుంది. ఇది చాలా ప్రమాదకరంకూడాను. బిన్నాశాను పండించే బియ్యంపైన ఆధారపడి ఉంటుంది చాలావరకు- తాయ్‌లాండ్ కూడా అంతే. సింహళంలో ప్రధానమయిన సరుకు రబ్బర్-

అనేక దేశాలు తాము పండించే సరుకుల్లో ఏవో కొన్నిటిని ఆధారం చేసుకొని వాటిని మాత్రం ఎగుమతి చేసుకుంటూ ఉంటాయి మారిషస్ దీవులనుంచి ఎగుమతి అయ్యేది ఒక్క పంచదారే ప్రధానముగా- సింహళ దేశం ఎగుమతులద్వారా గడించే సొమ్ములో దాదాపు సగం ఒక్క తేయాకుద్వారానే లభిస్తుంది- భారత దేశం ఎగుమతులవల్ల వచ్చే డబ్బులో అయిదోవంతు తేయాకుమీదనుంచే గా వే. పాకిస్తాన్ ముఖ్యంగా ఎగుమతి చేసేది అపరిమిత- ఉగాండా కాఫీని, ఘనాదేశం కోకోనూ ప్రధానముగా ఎగుమతిచేస్తాయి- అందుచేత ఆయా దేశాలకి అవి పండించి ఎగుమతిచేసే ఈ పరుకులకి నిలకడ అయిన, న్యాయమైన ధరలు గిట్టుబాటవడం చాలా ముఖ్యమన్నమాట; ఆయాదేశాలలో అనేకమంది ప్రజలు ఆయా సరుకుల పైన ఆధారపడి ఉటూ ఉంటారు ఆయాదేశాల ఎగుమతుల ఆదాయంలో హెచ్చుభాగం ఈ సరుకులద్వారానే లభిస్తుంది-

దేశ్యేరు ఆసియా దేశాలలో ఈ సమస్యను విభిన్నమార్గాలలో పరిష్కరిస్తూ ఉన్నారు. అందరి ఆశయమూ మాత్రం ఒక్కటైనా వ్యవసాయ చారుడికి. సరసమయిన కనీసపు ధర గిట్టుబాటయ్యేటట్టు జాగ్రత్తవహించడం- సింహళంలో ప్రభుత్వం బియ్యం ధర విషయంలో సబ్సిడీ ఇస్తుంది. జపాన్ గోధుమ, బార్లీ వంటలకి సబ్సిడీ లిస్తుంది, భారత ప్రభుత్వం దేశంలో బియ్యం, గోధుమ జనసామాన్య ధరలు స్థిరస్థాయీకరంచి పడిపోయే సూచనలున్నప్పుడు స్వయంగా పరుకు కొంటుంది, వర్షదేశానికయ్యే ఖర్చులు మొత్తంమీద వేర్వేరు సరుకుల ధరవరలు ఇట్టి ప్రభుత్వం ఈ పరుకులకు చెల్లించే ధరలు నిర్ణయమవుతాయి- పాకిస్తాన్‌లో వారా కొనేప్పుడు చెల్లించే కనీసపు ధరను నిర్ణయిస్తూ ఉంటారు- జపాన్, ఇండో నీషియా, సింహళం యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ దేశాలలో సరుకుల వర్తకాల సంఘాలద్వారా ఉత్పత్తిదారుల వద్దనుంచి కొంటూ ఉంటారు-

ఆయా పరుకులకి ప్రపంచం మొత్తంమీద చెలామణిలో ఉండే ధరలను బట్టి వేర్వేరు దేశాలకి ఎగుమతులద్వారా లభించే సొమ్ము మారుతూ ఉంటుంది. రెండవ ప్రపంచ యుద్ధం అయినప్పటినుంచీ అంతర్జాతీయ విపణిలో జనసామాన్య ధరలు విపరీతంగా మారిపోతూ వస్తున్నట్టు ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ తయారుచేసిన ఒక నివేదిక తెలియచేస్తున్నది. ధరల్లో ఈ ఒడుదుడుకులకు మూలముగా వార, వార పరుకుల విషయంలో అంతర్జాతీయ విభజన విధిలో భారత, పాకిస్తాన్ దేశాలు పాటి పడటంలో కూడా ఎన్నోమార్పులు వచ్చాయి. వారను ఉత్పత్తి చేసే వారి కాబడి కూడా ఒడుదుడుకులకి గురి అయింది.

మామూలుగా, వ్యవసాయ ఫలసాయాల ధరవరలు ఆసియా దేశంలో అంతర్గతమైన కొన్ని అంశాలపైనా తదితర అంశాలు కొన్నిటిపైనా ఆధారపడి ఉంటాయి. ఉత్పత్తి, వ్యాపారము కూడా ముందుగా అనుకొన్న ఒక పద్ధతి ప్రకారం సాగేట్టు చూచుకోగలిగితే ధరలు కొంతవరకు నిలకడగా ఉంచుతోవచ్చు. ఇలా జరగాలంటే ఆయా పరుకులకి అంతర్జాతీయముగా గిరాకీ హెచ్చుగా నిలకడగా ఉండేట్టు చూసుకోవడం అవసరం మరీ చిన్న చిన్న కమతాలు, తక్కువ దిగుబడి, పాతబడిన వ్యవసాయ పద్ధతులూ సహకార సంస్థల కొరత, పడ్డీ వ్యాపారస్థుల ప్రాబల్యం- మొదలయిన అంతరంగిక సమస్యల మూలముగా ఉత్పత్తి మందగిస్తుంది. నుంచి ధర లభించనంతా ఫలసాయాన్ని దగ్గర ఉంచుకునే స్తోమతు పంటదారుకి లేకుండా పోతుంది. ముడి పదార్థాలూ, వ్యవసాయ దినుసులూ దిగుమతి చేసుకున్న అభివృద్ధి చెందిన దేశాలు గనక పరుకు కొనడానికి చెల్లించే ధర పడిపోకుండా చూస్తే చాలు అంతర్జాతీయ రంగంలో ఆర్థికముగా పరిస్థితి కుదటబడడానికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

నూనెపరిశ్రమ కబంధులు షెల్, ఎసోలు

ఇక వాటిని విస్తరించనీయమని కేంద్ర ఇంధన మంత్రి శ్రీ మాలవీయ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

నూనెశుద్ధి కర్మాగారాల విస్తరణను ఇకపై ప్రభుత్వరంగములోనే సాగించడానికి ప్రభుత్వం కృతనిశ్చయమై ఉందని నూనెపరిశ్రమలో కబంధుల్లాగాఉన్న బర్మాషెల్ ఎసో సంస్థలను ఇక పెరుగనియమని కేంద్ర ఇంధన వ్యవహారాలమంత్రి శ్రీ కె.డి. మాలవీయ ప్రకటించారు.

కొన్ని కీలక మంత్రాంగాలద్వారా పోటీలేని వ్యవస్థా నిర్మాణానికి ప్రభుత్వం పూనుకొని తీరుతుందని శ్రీ మాలవీయ తన శాఖ బడ్జెట్ డిమాండ్లపై చర్చకు జవాబిస్తూ స్పష్టపరిచారు. నిన్న సోమవారం మూడు తీవ్ర స్వరణ సమస్యలని ఆయనఅన్నారు. జాతిప్రయోజనాల దృష్ట్యా ప్రయివేటు సంస్థలతో సహకారంగురించి ఒప్పందాలు ఏర్పాటు చేసుకోవడం తాయని పేర్కొంటూ కొచ్చిన్ లాంటి మూడు శుద్ధి కర్మాగారం ఏర్పాటుకు అమెరికా కంపెనీ ఫిలిప్స్‌తో జరిగిన ఒప్పందాన్ని ఆయన ఉదహరించారు. కొన్ని ఆయిల్ కంపెనీల తరపున పత్రికల్లో కానించబడుతున్న ప్రభుత్వ వ్యతిరేక విమర్శలను ఈ విషయమై పాటించేదిలేదని శ్రీ మాలవీయ స్పష్టపరిచారు.

హేంకారువా. మాలవీయ వాగ్వాదం

అంతకుపూర్వం శ్రీ హేంకారువా శ్రీ మాలవీయను ఆనిలిక మంత్రిగా పెర్కొని విశాఖపట్టణ కంపెనీకి లైసెన్సు లిచ్చినందుకు రాజీనామా ఇవ్వాలన్నారు. దానిపై శ్రీ మాలవీయ శ్రీ హేంకారువా ఆరోపణలు అన్యాయమైనవని తాను ఋజువుచేస్తే శ్రీ శ్రీ హేంకారువా రాజీనామా ఇస్తారాలని ప్రశ్నించగా కాంగ్రెసువారు, హర్షధ్వానాలు చేశారు. కాంగ్రెస్ కార్యదర్శి వ్యూటిస్కీకు "మరిచంగి కరిస్తారా ఈ ఛాలెంజిని" అని మందలించేదాకా శ్రీ హేంకారువా తీక్షణ పడ్డారు. అప్పుడు "సరే. జుడిషియల్ విచారణద్వారా నా ఆరోపణలు నిరాధారాలని ఋజువైతే రాజీనామా ఇస్తాను" అన్నారు.

శ్రీ మాలవీయ తన ప్రసంగంలో విశాఖపట్టణ కంపెనీకి ఇచ్చిన లైసెన్సులను గురించిన ఆరోపణలు నిరాధారాలో తేల్చుకోడానికి అవసరమైతే పైళ్ళను పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ నాథపాయికి చూపిస్తానన్నారు. కాంగ్రెసు వారు హర్షం ప్రకటించారు. శ్రీ హేంకారువా, శ్రీ ద్వివేదీలు ముందుగానే దురభిప్రాయపూరితులై ఉన్నందున పైళ్ళు మూడోవ్యక్తి శ్రీ నాథపాయికి చూపిస్తానని శ్రీ మాలవీయ పేర్కొన్నారు. అప్పుడు శ్రీ హేంకారువా తానన్న మాట అక్షరం విచారం వ్యక్తపరిచారు.

శ్రీనగర్‌కు పోతున్న బస్సుకు ప్రమాదం

శ్రీనగర్, ఏప్రిల్ 12

జమ్ము నుండి శ్రీనగర్‌కు ప్రయాణముచేస్తున్న ఒక బస్సు ఒక కాలువలో పడిపోయిన ప్రమాదమందు పలువురు చనిపోయారని తెలుస్తున్నది. ఇనిపోలో సమీపాన ఈ ప్రమాదం జరిగింది. బస్సులో పర్యటకులు ఎవ్వరూ లేరు.

మంత్రి శ్రీ అలిపాటికి పుత్రవియోగం

హైదరాబాదు, ఏప్రిల్ 12

రాష్ట్రము న్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ అలిపాటి వెంకట్రామయ్యకు పుత్రవియోగం సంభవించింది. ఆయనకుగల ఒకే కుమారుడు శ్రీ మోహన్ రావు నిన్న తెనాలిలో చనిపోయారు. విశాఖపట్నం పర్యటనలో ఉన్న మంత్రి వెంటనే తెనాలి చేరుకొని అంత్యక్రియల్లో పాల్గొన్నారు-

దిగుబడి, పాతబడిన వ్యవసాయ పద్ధతులూ సహకార సంస్థల కొరత, పడ్డీ వ్యాపారస్థుల ప్రాబల్యం- మొదలయిన అంతరంగిక సమస్యల మూలముగా ఉత్పత్తి మందగిస్తుంది. నుంచి ధర లభించనంతా ఫలసాయాన్ని దగ్గర ఉంచుకునే స్తోమతు పంటదారుకి లేకుండా పోతుంది. ముడి పదార్థాలూ, వ్యవసాయ దినుసులూ దిగుమతి చేసుకున్న అభివృద్ధి చెందిన దేశాలు గనక పరుకు కొనడానికి చెల్లించే ధర పడిపోకుండా చూస్తే చాలు అంతర్జాతీయ రంగంలో ఆర్థికముగా పరిస్థితి కుదటబడడానికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

నాగార్జునసాగర్ వద్ద ఏర్‌కండిషన్డ్ అతిథి గృహం

"విజయవిహార్"కు 10 వ తేదీన ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

విజయపురి, ఏప్రిల్ 12

నాగార్జునసాగర్ ప్రాజెక్టు సుందర సమగ్ర దృశ్యాన్ని అతిథులు, పర్యటకులు చూడగల కీలక ప్రదేశములో "విజయవిహార్" అనుగుత్తర ఏర్‌కండిషన్డ్ అతిథి గృహానికి యీ నెల 10 వ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

కీలకుల ఖర్చుతో నిర్మించబడిన ఈ అతిథి గృహంలో మొత్తం 8 నివాస భాగాలున్నాయి. నాగార్జున సాగర్ ఆంధ్రప్రదేశంలో యీవంటి అతిథి గృహాలు కలవు కూడా.

జెనీవా చర్చలో తటస్థరాజ్యాల అనిశ్చిత వైఖరి

శ్రీ సి.వి.నరసింహన్ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

జెనీవాలో 17 రాజ్యాల అణ్వస్త్ర నిషేధ వ్యవహారాలసమావేశం ప్రపంచనను పరిష్కరించు కోకుండానే ప్రస్తుతం జాయిదా పడిందంటే తటస్థరాజ్యాలు ఒక రాజీ ప్రతిపాదనను స్థిరపరచక పోవడం వల్లనేనని తాను భావిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి ఉన్నతకార్యదర్శి ఊంతాంగం అధిపతి శ్రీ సి.వి. నరసింహన్ అన్నారు.

జెనీవాసమావేశం ఈస్టర్ వందుగ దృష్ట్యా తిరిగి మే 17వ తేదీవరకూ జాయిదా పడింది.

శ్రీ నరసింహన్ నేడే బొంబాయి మీదుగా న్యూ యార్కు బయలుదేరారు. ఆయన నగరంలో రెండుదినాలుంటారు.

వ్యవసాయోత్పత్తిని దేశవ్యాప్తంగా హెచ్చించాలి

ప్రధాని నెహ్రూ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

వ్యవసాయంలో ఉత్తమ పద్ధతులు అవలంబించి ఎకరానికి పండేదానిని పెంచాలని పిల్లలాలున్న రేక నృపాలుపుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టులలోని నీరును వాడుకోవాలని ప్రధాని నెహ్రూ కోరారు.

వ్యవసాయోత్పత్తిపై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో జరిగినచర్చను ముగిస్తూ ఐదు మిలియన్‌ల ఎకరాల సేద్యంచేయగలిగిన నీరు మన ఇరిగేషన్ ప్రాజెక్టులనుండి వృథాపరుస్తున్నామని పిల్లాలువల ప్రవేశించడం వల్ల ఈ నీరు గ్రామాలకు ఉపయోగపడగలదని దేశపు కొన్నిభాగాలలో వ్యవసాయోత్పత్తి బాగానే పెరిగిందని ఎకరానికి వాల్గు బస్తాలకు పంటపూర్వకంకన్నా అధికంగా సాధించబడుతున్నదని వీరు పూర్వించారు. దేశమంతా వ్యవసాయోత్పత్తిని నూటికి నూరుపాళ్ళు పెంచడానికి గట్టికృషి జరుగవలసి ఉన్నదన్నారు. ఎండు ఆకులు మన దేశంలో ఎరువుగా వాడబడవని వానిని తగులపెట్టుతారని ఈ ఆకుల పొడిగాదేని వీనిలో రసాయనిక ఎరువులకలిపి చేలలో వాడిక పూపాలం పెరిగి పంట అభివృద్ధి అవుతుందని చెప్పారు.

లాలాపేటలో ప్రసూతి కేంద్రం నిర్మాణం

సికింద్రాబాద్, ఏప్రిల్ 12

సికింద్రాబాద్, లాలాపేటలో 64 వేల ఖర్చుతో ఒక ప్రసూతి కేంద్రాన్ని నిర్మించనున్నట్లు తెలుస్తున్నది. ఇందుకై 4476 చదరపుగజాల భూమి స్వాధీనానికై స్థాయీ సంఘానికి మాచిస్తూ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ నివేదిక అందజేశారు.

హకీంపేటకు ఆర్.టి.సి. బస్సులు

హైదరాబాద్, ఏప్రిల్ 12

హైదరాబాద్ ఏర్‌ఫోర్స్ స్టేషన్ వెస్ట్ శిక్షణవిభాగంలో శిక్షణ పొందుతున్నవారి సౌకర్యార్థం ఆర్. టి. సి. వారు ఏప్రిల్ 15 నుండి హకీంపేట వరకు బస్సులు ఏర్పాటు చేస్తున్నారు.

సికింద్రాబాద్ స్టేషన్ నుండి లాల్ బజార్, అమ్ముగూడా, బోలారము, రిసాలాబజార్ లమీదుగా పోయే యీ బస్సులు రోజూ ఉదయం 8-30, మధ్యాహ్నం 1-00, సాయంత్రము 3-45, రాత్రి 6-35, 10-10 లకు వెళుతాయి; హకీంపేటనుండి బస్సులు 9-15, 2.00 4-40, రాత్రి 7-30, 11-03 లకు బయలుదేరుతాయి. రాత్రి అఖరుబస్సు రిసాలా బజార్ వరకే ఉంటుంది.

స్వర్ణకారులకు మహారాష్ట్ర ప్రభుత్వం సహాయం

నాగపూర్, ఏప్రిల్ 12

నాగపూర్, అకోలా జిల్లాలలోని స్వర్ణకారులకు తోడ్పడే నిమిత్తం మహారాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రు.80 వేల చొప్పున ఇచ్చింది- విదర్భలోని అరుజిల్లాలకు జిల్లాకు 2.వేలచొప్పున స్వర్ణకారులకు ఇవ్వజానికై మంజూరు చేయబడినది.

జోగిపేట టౌన్ మాస్టరు ప్లాన్

ముంసిపాల్టి ప్రత్యేక సమావేశంలో ఆమోదం

(మా విలేకరి)

జోగిపేట, ఏప్రిల్ 12

జోగిపేట టౌను మునిసిపాల్టీ ప్రత్యేక సమావేశం యీ నెల 6 వ తేదీన పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ కె. లింగారెడ్డి అధ్యక్షతన రిగి మాస్టర్ ప్లాను ఆమోదించబడింది.

జోగిపేట టౌను మాస్టరు ప్లాను పటమును రాష్ట్రటౌన్ ప్లానింగ్ శాఖ అసిస్టెంటు డైరెక్టర్ యీ సమావేశానికి హాజరై స్వయంగా సభ్యులకు విశదీకరించారు. ఈ ప్లాను 8 సంవత్సరాల క్రిందటనే ప్రయత్నించబడి సుమారు 6 వేల వ్యయముతో సిద్ధము చేయుటకు తీర్మానించబడినది. ఈ సమావేశంలో పరిగణనముగా ఆమోదించబడినది. జోగిపేట ప్రజానీకానికి ఎక్కువ నష్టము కాకుండా కావలసినవి వ్యక్తిగతము లేకుండ టౌనులోని చిన్న రోడ్లును సవరించుటకు యీ మాస్టర్ ప్లానులో తెలిపారు. ఈ మాస్టర్ ప్లాన్ ఆమోద వార్త ప్రజలలో ఉత్సాహాన్ని కలిగిస్తున్నది.

క్లాక్‌టవర్ మరమ్మతుకై అభ్యర్థన

జోగిపేట పట్టణ మధ్యలోఉన్న క్లాకుటవర్ గడియారము పెడిపోయి, చిలుముపట్టి చాల దినములు కావచ్చింది. స్థానిక వర్తకులు, పరిసర గ్రామాల ప్రముఖులు చందాలు పోగుచేసి ఈ గడియారమును ఏర్పాటు చేసుకున్నారు. వర్తక వాణిజ్య కేంద్ర స్థానంగా పలువీధుల కూడలిలో అందరికి అందుబాటులో వున్న యీ గడియారము పెడిపోవుట వలన అందరికి ఇబ్బందిగా ఉంటున్నది. కాన పురపాలక సంఘముకారు గడియారాన్ని మరమ్మతు చేయించాలని ఆశ్యర్థించ బడుచున్నది.

రంగంపేటలో రక్తనిధి వసూళ్ళు

ఇక్కడికి 8 మైళ్ల దూరములో నున్న రంగంపేట గ్రామములో ఇప్పటికి జాతీయ రక్తనిధికి 156 రూపాయిలు వసూలుచేసి పంపారు. మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి రు. 105 లు యిచ్చారు. విశాల పరపతి సంఘము వారు రు. 51 లు యిచ్చారు.

చింతకుంట పంచాయితీనుండి రక్తనిధి

మనుసానిపల్లి రోళ్ళపాడు, చింతకుంట గ్రామాలు కుగ్రామములే అయినప్పటికీ ఆ గ్రామాల్లోని పెద్దలుకలిసి చింతకుంట పంచాయితీ పక్షమునుండి రు. 516 లు రక్తనిధి యిచ్చినారు.

కార్మికులకై కొత్త ఆసుపత్రుల ఏర్పాటు

పారిశ్రామిక కార్మికులకు అధిక వైద్య సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్, నిరిపూరు-కాగజ్‌నగర్‌లోను, మైసూర్ రాష్ట్రంలో అస్సిసుప్, దండేలి వద్దను, పంజాబులో అమృత్‌సర్‌లోను కార్మికుల ఆరోగ్య భీమా పథకంక్రింద ఆసుపత్రులను యేర్పాటు చేయాలని అనుకుంటున్నారు- వీటిని గురించిన పథకాలను అంచనాలను తయారు చేయటం పూర్తయింది.

బొంబాయి, ముద్గాను, బెంగుళూరు, కాన్పూర్ నగరాలలో ఈ పథకం క్రింద ప్రస్తుతం పాలుగు ఆసుపత్రులు వున్నాయి.

ఇదేగాక, ఇండోర్‌లోను, బొంబాయిలో వోర్లీలోను, ఒరిస్సా రాష్ట్రములో రౌర్కెలాలోను, కలకత్తాలో కుమర్‌హాట్టి, కాలీలోను ఆసుపత్రులు నిర్మించబడుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్టణం వద్ద ఒక ఆసుపత్రినీ, వరంగల్, విజయవాడ, ఆదోనీలలో ఒక్కొక్కదానిలో ఒక్కొక్కటి చొప్పున కుటీర ఆసుపత్రులను నిర్మించాలని గూడా నిశ్చయించారు. పంజాబ్‌లో ఫరీదాబాద్‌లోను, అగ్రధీ వద్ద యాక్సు నగర్‌లోను ఆసుపత్రుల నిర్మాణానికి గూడా కార్మికుల ఆరోగ్య భీమా పథకశాఖ్యాపరేషన్ సమ్మతించింది.

కార్మికుల ఆరోగ్య భీమా పథకం క్రింద భీమా చేసుకున్న వ్యక్తులకు చికిత్స చేయటానికని ఆంధ్రప్రదేశ్‌లో హైద్రాబాదు, వరంగల్, విశాఖపట్టణం, గుంటూరు, కాకినాడ, కర్నూల్, తిరుపతిలోను, ప్రభుత్వ బొంబాయిలోను, మైసూరు నగరంలోను అదనముగా, రోజంతాగాకుండా కొన్నిగంటలు కాలంపాటు పని చేసే, ప్రత్యేక నిపుణులు 33 మందిని నియమించారు.

1963 డిసెంబరు 31న ఈ కార్మికుల ఆరోగ్య భీమా పథకం క్రింద కార్మికులకు 402 ఆసుపత్రులలో వైద్య సహాయం సమకూర్చబడుతున్నది. వీటలో 3.2 రోజంతా పని చేసే ఆసుపత్రులు, 37 సంచార ఆసుపత్రులు, 26 రోజులో కొన్నిగంటలు పాటే పనిచేసే ఆసుపత్రులు వున్నాయి.

చైనాసేనలఆక్రమణలో ఉత్తర లావోస్ నగరం

లావోస్ రాయబారి రక్షణవాంగ్ వివరణ

కాంగ్‌కాక్, ఏప్రిల్ 12

రెండు కమ్యూనిస్టుసైనిక దళాలు మార్చి 28 న ఉత్తరలావోస్‌లోని పాంగ్ సింగ్ అనేనగరాన్ని ఆక్రమించుకొని ఇప్పటికీ అక్కడే ఉన్నాయని లావోస్ రాయబారి నీనింగ్ రక్షణవాంగ్ నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో ప్రకటించాడు.

రక్షణ వాంగ్ నిన్ననే వియంటైన్ నుండి తిరిగి వచ్చాడు.

లావోస్ తటస్థ ప్రాతిపదికమీద పాలనాధికారాలని జెనీవా సమావేశంలో ఇచ్చిన హామీనిపాటించి లావోస్‌వర్గమూ, పైథాకమ్యూనిస్టులూ ఉల్లంఘిస్తున్నందుకు రక్షణవాంగ్ విచారం వ్యక్తపరిచాడు.

వేలం వేలం వేలం

గోషామహాల్ కుంటలో 400 చ. గ. వైశాల్యపు స్థలములో అధునాతన సౌకర్యములతో నిర్మించబడిన నూతన గృహము 21-4-68 ఉ॥ 11-0 గం. వేలం వేయబడును.

కొనదలచినవారు ఇంటిని మరియు సంబంధించిన డాక్యుమెంట్లను 20-4-68 వరకు తనిఖీ చేసుకోవచ్చును.

షా అండ్ కంపెని (పబ్లిక్ ప్రాపర్టీ అక్షనీర్స్)

బిందుబిరోడ్, హిమాయత్‌నగర్

దివాన్‌దేవిడివద్ద 14-4-68 ఆదివారం ఉ॥ 10-0 గం.

గొప్ప వేలం

పెద్ద మొత్తంలోగల రంగూన్ టీక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, వందలాది కరుగేటెడ్ షీట్లు, ఇనుపకమ్మలు, గర్డర్లు అనేక రకముల నిర్మాణపు సామగ్రి, ఫర్నీచర్, బ్రాకెట్, డ్యూరీలు, అలంకరణ వస్తువులు, సైకిళ్ళు మరియు రిటైరయిన ఆఫీసర్ల గృహములలోని అందమైన వస్తువులు గలవు.

నేడే తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్ అక్షనీర్స్

ఫోన్: 44111

మధురమైన పాటలతో అద్భుతమైన మహత్తర చిత్రం

ధైర్యంకలిగిన, విద్యావంతులైన బాలికలకు నూతన మార్గమును చూపు ఉత్తమ కథావస్తువు

అన్నపూర్ణా వారి:

చదువుకున్న అమ్మాయిలు



నిర్మాత: డి. మధుసూదనరావు B. A దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు

సంగీతం: రాజేశ్వరరావు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, కృష్ణకుమారి, రేలంగి, గుమ్మడి, సూర్యకాంతం, పద్మనాభం.

దీపక్ మహల్- హైదరాబాద్ & అంజలి- సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: ఉ॥ 11-30, 2-45, 6-00, 9-30 గం॥

నేడు, రేపు 4 ఆటలు: ఉ॥ 10-30, 3-30, 6-15, 9-30 గం॥

అడ్వాన్సు బుకింగ్: ఉన్నత తరగతులకు రెండు థియేటర్లలో

మరియు శ్రీనివాస్-వరంగల్ & పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్

—సమయగ విడుదల

Edited printed and published by N. Nrothm Reddy M. A. for the Golkonda Publication Ltd at Golkonda Printing Press Hyderabad (A. P)